Reg. No. 757

అభినవసరస్వతి

[మాసపత్రిక]

[illegible]ఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరు.

సంపుటము	1941 సం॥ ఫిబ్రవరి నెల 15 వ తేది	సంచిక
32		11

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	10 0 0	చందాదారులకు	రు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Guntur by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

రాజపోషకులు.

శ్రీమంతు, రాణి ఆదిలక్ష్మీదేవమ్మ బహాదరుగారు,
గద్వాలసంస్థానము.

ప్రధానపోషకులు.

౧ శ్రీశ్రీ జగద్గురు సచ్చిదానందాభినవశంకర భారతీస్వాములవారు,
హంపి.

౨ శ్రీశ్రీ జగద్గురు, అభినవోద్దండ విద్యాశంకరభారతీ
స్వాములవారు, పుష్పగిరి

౩ తంగెడ నరసింహారావుగారు, కరణము, మోర్జంపాడు.

౪ ఆర్. రామారెడ్డిగారు, దైవముదిన్నె.

౫ రాజా సురభి వెంకటరత్నాంబ బహాదరుగారు,
రాణీ, ఆఫ్ జటప్రోలు, కొల్లాపురము.

౬ శ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి.

౭ రాజా రఘునందనసింగుగారు, నెల్లుట్ల.

౮ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురము.

పోషకులు.

౧ జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు.

౨ రాజా కందుకూరు బాలసూర్యప్రసాదరావు బహద్దరు
జమీందారుగారు - దేవిడి

౩ కొండ్రి వెంకటకృష్ణారెడ్డి దేశముఖుగారు, బసవాపురము.

౪ రామచంద్రారెడ్డి దేశముఖుగారు, ఇసునూరు.

అభినవసరస్వతి

సంపుటము ౩౨ | విక్రమ నామసంవత్సరము మాఘమాసము | సంచిక ౧౧

త్యాగరాయారాధనమహోత్సవము

ఈమహోత్సవ మిప్పటికి 16 సం॥ల నుంచి సికిందరాబాదు వకీలు గొట్టుపర్తి సుబ్బారావుగారిచే జరుపఁబడుచున్నది. వారు సనాతనధర్మపరులు, భగవద్భక్తులు, బహుకళాపరిచయులు, పండితప్రియులు, కవులు, గానలోలురు; కావున గానాచార్యులగు త్యాగరాయలయందలి భక్తిచే నీయుత్సవ మారంభించిరి. త్యాగరాయలు తన కృతులవలన నాంధ్రదేశముననే కాక యఖిలదేశమునఁగూడ యశశ్శరీరులై యలరుచుండుటచేఁ గేవల సంగీతప్రధానములైన తత్కృతు లీయుత్సవసందర్భమునఁ బాడించుట ప్రథమకార్యము. అందులకు గాయకులు సాధనము. అందువలన నాసంగీతవిద్వాంసులే యయ్యుత్సవమున కలంకారభూతులు. అందుననే శ్రీసుబ్బారావుగారా విద్వాంసులనే యాహ్వానించి పాడించి శ్రోతలచే గీతామృతము గ్రోలించి సంగీతపాఠకులకు సత్కారములు సల్ప మొదలుపెట్టెను. తద్విద్వాంసులకుఁ ద్యాగరాయ లాచార్యులగుట వారియందు వారనిభక్తి యుండవలసినదే. భక్తిని బ్రకటించుటకే పాడవలసినది కాని బహుమానాభిలాషతోఁ బనికిరాదు. ఈవివర మంతయు సుబ్బారావుగారు వారికి సుబోధముచేసి రాకపోకల ఖర్చులును రొంకవబహుమానమును మాత్రమే జరుపుచు సంతోషపెట్టి పంపుచుండిరి. పుష్యబహుళ ౧౦, ౧౧, ౧౨ లు మూడురోజులు సంగీతవిద్వాంసులకే కాక శ్రవణమునకు వచ్చిన సర్వులకును నన్నదాన మాజ్యప్రాజ్యముగను భక్ష్యభోజ్యసంయుతముగను బహుశ్లాఘ్యముగాఁ గావించుచుండిరి. ఈయుత్సవవ్యయమునకు మొదలుమొదట నుత్సాహవంతులై యూరివారును నూరులును జందాలిచ్చి సహాయపడుచుండిరి. కాని క్రమక్రమముగా నది గగనకుసుమము కా మొదలుపెట్టినది. అట్టిసాహాయ్య మబ్బుపట్ల సుబ్బారావుగారు స్వయముగాఁ గవులుగూడ నగుట గాయకులనే కాక కవిసమ్మేళనముకూడఁ గావింప భావించెను. చతుఃపంచ సం॥ ల నుంచి సాగెను. అకవులను గాయకులతోపాటే గౌరవించుచుండెను. కాని 10 మాసములనుండి యారోగ్యము తప్పియుండుటచేతను జందాలు సరిగా వసూలుకాకుండుటచేతను నీ సం॥ గాయకులతోడనే కథ నడపెను. అది యర్హమనియే యస్మదభిప్రాయము.

శ్లో. సంగీతమపి సాహిత్యం సరస్వత్యా స్తనద్వయం
  ఏక మాపాతమధురం, మన్య దాలోచనామృతం.

ఆలోచనామృత మభిజ్ఞులుదప్ప నన్యు లనుభవింప నసర్హులు. శ్లో. శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణీ. ఆయుత్సవము నడపు సుబ్బారావుగా రభిజ్ఞులే యైనను నానందమనుభవింపవలసినవా రవేషకు లందఱు నైయున్నవారు. ఆయానందము గాయకులవలననే కాని కవులవలనఁ గలుగనేరదు. వారు సారస్య మెఱుఁగఁగలవారినే సంతోషపెట్టఁగలరు కాని యొరుల తలల నూఁపింపఁజాలరు. అట్టిచో నార్థికపరిస్థితినిబట్టియో

యన్యమునుండియో యైన యాత్మసన్మానాభావ మవమానమని యనుకొనక యధిగం భీరులగుటయే యర్థము. కాని కర్త గాయకసత్కార కాలమునఁ గవుల నాహ్వానింప కుండ నుండవలసియుండెను. అదియే యగౌరవమగునని యట్లు చేసియుండఁబోలు. వీని కేమి ? రాముని కృపవలన రావుగారు రహితామయులై రసికుల తోడ్పాటు పొసఁగఁ గలుగుచోఁ గవులనే కాదు, గాయకులనే కాదు, త్రియావిదులఁగూడఁ దనుపఁగలరు. ఆస్తా మేతత్. సంగీతవిద్వాంసులను రాంకవములచే రావుగారుంబోలెఁ బద్యములచేఁ బండితకవులును బహూకరించిరి. అందుఁ బాపట్ల హనుమచ్ఛాస్త్రిగారినిగూర్చిన చిలుకూరి శ్రీరాములుగారి పద్య మొకటిమాత్రము ప్రకటీక్రియమాణము.

మ. బళిరే ! గాయకసార్వభౌముఁడని చెప్పన్ వచ్చుఁబో నిన్ను. మం
గళ మాఁగావుత నీకు నెల్లపుడునున్. కల్యాణదం బెన్న నీ
గళమాధుర్యము. వర్ణనీయమగుచుం గన్పట్టు నద్దాన ని
శ్చలసౌఖ్యంబు లభించె మాకు హనుమచ్ఛాస్త్రీ ! భవద్గీతికన్.

కొన్ని శంకలు

ఈక్రిందిపదములందును వాక్యములందును నాకు మును పెన్నఁడును గోచరింపని శంకలు నిన్న మొన్నఁటినుండి గోచరించుచున్నవి. అందులకుఁ గారణము తుట్టతుద నుటంకించెదను. మున్ముందు సందేహమునకుఁ దావలములగు వాక్యములను బదములను నుదాహరించెదను.

1. వేడ్కన్ షష్టిపూర్త్యుత్సవక్రమము, 2. హెచ్చన్ హెచ్చి వర్ధిల్లుతన్, 3. దానవిభవాంచితుఁడు, 4 అంచితగోపరిపాలకుండై, 5. బుధనందనకృష్ణుఁడు, 6. మధురకవ్యయముంగొని, 7. పుస్తకాలయసుసంగతి, 8. బేరసారములవంకకు, 9. ఆకడకుఁ బోఁడు, 10. మధుమాంససేవకు మనసు సేయండు, 11. సత్పూతచరిత్ర, 12. సెగ్గికొన, 13. ప్రివీణోక్తపరీక్ష, 14. యమ్. యె. పరీక్ష, 15. అంచితవిభవస్తు, 16. సమయప్రాప్తశకంబు, 17. సంఖ్య నొప్పంగ, 18. సుశీలవిభుండు 19. నడుపును దనమాటఁబడిని మగని, 20. ప్రియంబున సెప్పడుఁ దన్నుఁ గొల్వ, 21 కృష్ణకుమారినాఁదత్కుమారి...చాలును. పద్యములేమో. 17 మాత్రమే; ఏదోదోషముగాఁ దోఁచుచోటు లింకనన్ని. ఆలాగు తోఁచుట యెవరిమతమున నందురేని పద్యకర్తలమతము ననే. ఇతరులమతముననో, దోషములు కావు. ఆయీ పద్యము లెవరు రచించిరో యెవరినిగూర్చి రచించిరో యేసందర్భమున రచించిరో అనునంశములు లోఁగడ నుదాహరించిన మాటలలోఁ గొన్నిటివలన విశదమే కాన నావిషయమునుగూర్చి లేశమును వివరింప నైతిని. పద్యకర్త యాయీచోటుల నున్నశంక లెట్టివని ప్రశ్నించునెడల వెంటనే తన్మతానుసారముగా వివరింపఁబడును. '[illegible]ణాతి రవధార్యా యత్నతః పండితేన' - కొన్ని బొత్తిగా ననువదింపరానివిగా నుంటచే గూఢముగా నుంచవలసివచ్చినది. తప్పనివిధియైన పుడు వివరింతును.

—• న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి •—

(దైవజ్ఞరత్న చింతలపాటి సుందరరామశాస్త్రి సిద్ధాంతిగారు)

శ్లో. ఉశనా వేద యచ్ఛాస్త్రం, యచ్చ వేద బృహస్పతిః।
స్వభావేనైవ తత్సర్వం స్త్రీబుద్ధౌ సుప్రతిష్ఠితమ్॥

పూర్వకాలమున స్త్రీలలో విశేషప్రతిష్ఠావాచక లున్నారు. వారిలో ముఖ్యముగాఁ గీర్తిగణించిన సీత యహల్య తార మందోదరి ద్రౌపది యరుంధతి దమయంతి యనసూయ యమున సావిత్రి మొదలగు సాధ్వీమణులు నిగ్రహానుగ్రహసామర్థ్యము గలిగి యిహపర సౌఖ్యములఁ జూఱఁగొన్నినవా రనేకులు గలరు. స్త్రీల కుండఁదగిన యుత్తమగుణములలో నెట్టిలోపములఁ జేరనీయక స్వాతంత్ర్యము నభివృద్ధిఁ జేసికొని సర్వసమయములందు శీలమును గాపాడుకొని దుర్ఘటములైన కష్టములందుఁగూడఁ బాదారవిందధ్యానార్చన స్తోత్ర జప తపో నామస్మరణ శ్రవణ(భజన) సేవా త్మానుసంధానములనెడి తొమ్మిదివిధములగు భక్తిమార్గములచే భర్తను సర్వాత్మునిగా నమ్మి సంసారమనెడి సముద్రమును నిష్కళంక భర్తృధ్యానమనెడినౌకచే సులభముగాఁ దరించి ముక్తిమార్గావలంబులైన పతివ్రతారత్నములని యాచంద్రార్కముఁ జిరస్థాయియైన యశస్సు సంపాదించి యాదర్శకులైరి. కొద్ది కాలముక్రింద రత్నఖేటదీక్షితులను నొక పండితుఁడు కలఁడు. ఆయన సకలశాస్త్రవేది, షట్కర్మనిరతుఁడు. ఆదీక్షితులవారి కొకకొమార్తె పాండిత్యముగలిగి తలిదండ్రుల యాజ్ఞానువర్తినియై పెరుఁగుచుండెను. కొందఱు పండితులు దీక్షితులవారితో శాస్త్ర వాదన సలిపి జయించవలెనను కోర్కెతో వారిగృహమున కేతెంచిరి. గృహకృత్యముల నెఱవేర్చుచున్న కన్యక సగౌరవముగా వారి కుచితాసనము లర్పించి తనపని నెఱవేర్చుకొనుచుండఁ బండితులు బాలే! తవపితృపాదా గృహే సన్తివా? అని ప్రశ్నించిరి. అమ్మాయీ మీతండ్రిగారింటియం దున్నారా? యని దీని యర్థము. సన్త్యన్తర్గృహే, వక్తవ్యమస్తి కిం తేభ్యః; అని ప్రత్యుత్తరమిచ్చెను. ఇంటిలోనున్నారు, వారి కేమైనఁ జెప్పవలెనా? అని యర్థము. అంత వారు తైస్సాకం శాస్త్రేషు వివాదకేళిం కర్తుమాగతా వయమితి ప్రవక్తవ్యమ్- అనిరి. వారితో శాస్త్రములలో వివాదక్రీడకొఱకు వచ్చినారమని చెప్పుము. అని పలుకఁగా నాబాలిక తా నాచరించుచున్న గోమయోదకక్షేపానుస్మృతమగు లయ గల పంచచామర వృత్తముతో నిబ్విధమున జవాబిచ్చెను.

శ్లో. విపశ్చితా మపశ్చిమే వివాదకేళినిశ్చలే
సపత్నజిత్యయత్నమేవ రత్నఖేటదీక్షితే
బృహస్పతిః క్వ జల్పతి? క్వ సప్పతిశ్చ సర్పరాట్?
హాసన్ముఖశ్చ షణ్ముఖః, శ్చతుర్ముఖశ్చ దుర్ముఖః.

పూర్వము రత్నఖేటదీక్షితులవారు మఱికొందఱుపండితులును వివాదకేళిలో నున్న సమయమునకు ముందే వీరి వాదనను జూచి యానందింపవచ్చిన బృహస్పతి సమస్తభాషలలోఁ బరిపూర్ణుఁడయ్యును మాటలాడలేనివాఁడయ్యెను. సర్వవేదశాస్త్రకళాపరిపూర్ణుఁడై వేయిఫణములుగల యాదిశేషుఁడును ననేకయుక్తిప్రయుక్తులుగల వాగ్మిత్వమునకుఁ గదల

నేరఁడయ్యె. ఈశ్వరపుత్త్రుఁడైన కుమారస్వామి సర్వతోముఖప్రావీణ్యము గల యాఱు ముఖములవాఁ డయ్యును సమయానుకూలనైపుణ్యముఁ జూచి యాశ్చర్యముతో మందహాస మొనరించెను. సృష్టికర్తృత్వాధికారియగు బ్రహ్మయు వివాదపరాక్రమముఁ జూడలేక నాల్గుమొగములను బ్రక్కకుఁ ద్రిప్పెను. కావున మాతండ్రిగారి దసమానపాండిత్యము సుమా? ప్రతిపక్షుల నతిచమత్కృతితోఁ బ్రయత్నములేకయె జయించును. అని జవా బీయఁగనే యాడపిల్ల యీమెయే యింత చమత్కృతితో మనకు జవాబిచ్చెను. దీక్షితుల వారితో వాదము మనకేలయని మనస్సు వెనుకకుఁ దఱుమ స్వగృహాభిముఖముగాఁ బాద ములు పలాయనమున కుపక్రమింప రసనము రవంతైనను జలింపకపోయె.

ఒకప్పుడు భోజరాజసన్నిధికి విద్వత్కుటుంబ మేతెంచె. వారిఁజూచి యాభోజ భూపాలుఁ డొక సమస్యనిచ్చెను. వృద్ధబ్రాహ్మణుఁడు నాయనభార్య కుమారుఁడుఁ గోడలు నల్గురు నాసమస్య ప్రత్యేకముగాఁ బూర్తిఁజేసి బహువిధబహుమానము లాభూపాలుని వలన నొందిరి. అందుఁ గోడలు పూర్తిఁజేసిన సమస్యాశ్లోక మిక్రిందిది.

శ్లో. ధనుః పుష్పమ్ మౌర్వీ మధుకరమయీ చంచలదృశాం
దృశాం కోణో బాణః సుహృదపి జడాత్మా హిమకరః
స్వయం చైకోఽనంగః సకలభువనం వ్యాకులయతి
క్రియాసిద్ధి స్సత్త్వే భవతి మహతాం నోపకరణైః॥

రాజా! మన్మథుని విషయమాలోచించఁగా వీరుఁడను ప్రసిద్ధి కెక్కెను. ధనుస్సు పుష్పములు (తేలికయు సౌకుమార్యమును గలవి.) నారి చూతమా తుమ్మెదలు. ఇఁక బాణములు స్త్రీల క్రీగంటిప్రసారములు. స్నేహితుఁడు జడమై చల్లనిరూపముగల చంద్రుఁడు. తానా శరీరమే లేనివాఁడు. ఇట్టిపరికరములతో సమస్తలోకములను వ్యాకులమొందించి తల క్రిందుఁజేయుచున్నాఁడు. గావున మహాత్ముల చేఁతలు (సంకల్పసిద్ధిచే) సత్త్వావలంబనము ననే సిద్ధినొందును. కాని యుపకరణములచేతఁ గాదుసుమా.

ఒక కన్యకకు వరునికొఱకై యనేకప్రదేశములు తిరిగి వేసారి కడ కొకనిందండ్రి తీసికొనివచ్చెను. చూచి కొన్నిమాటలు వినినపిదపఁ గన్యక తండ్రీ!

శ్లో. యస్య షష్ఠీ చతుర్థీ స్యా ద్విహాస్యచ విహాయచ
అహం కథం ద్వితీయా స్యా ద్ద్వితీయా స్యా మహం కథమ్॥

వరుని విభక్తిజ్ఞానముననే పాండిత్యము ప్రకటితమైనది. విహాస్యయను నవ్యయ మెవనికి షష్ఠ్యేకవచనమో విహాయయను నవ్యయ మెవనికిఁ జతుర్థ్యేకవచనమో యహ మను నస్మచ్ఛబ్దైకవచనముఁ గథమను నవ్యయపదము నెవనికి ద్వితీయైకవచనమో యట్టి వానికి నే నెట్లు సహధర్మిణి నగుదునని జవాబిచ్చెను.చూచితిరా స్త్రీలలో నెంతబుద్ధిబలముఁ బాండిత్యప్రకర్షయును గలదో! కావున నిక్కాలమునఁగూడఁ బాండిత్య మార్జించుటయు స్వాతంత్ర్యాభిలాషయును సమంజసమే. శ్రుతిలో నీవిధముగాఁ జెప్పఁబడెను.

స్త్రియస్సతీః, తాఉ మే పుగుంస ఆహుః ... లోకప్రసిద్ధా స్త్రియః సతీః సదా ప్రపాః గురుకటాక్షేణ సదేవసోమ్యేదమగ్ర ఆసీ దిత్యాదిశ్రుత్యుక్త పదసద్వస్తు

బుద్ధ్వా తదనుభవేన సదూప్రా వర్తంతే తా ఉ తాఅపి స్త్రియః మే మతే పుంస ఆహుః బ్రహ్మవిదః పురుషా న్కథయంతి ఇతి.

లోకమునఁ బ్రసిద్ధలగు స్త్రీలు సద్గురుకటాక్షవీక్షణమున నలవడిన సద్వస్తువిచారణ గలవారును వస్తువుయొక్క యానుభవముచే మంచిచెడ్డలు తెలిసి సత్స్వరూపులుగానున్న వారును యోగ్యమగు నాచరణగలవారు పురుషులని యర్థము. మఱియుఁబురుషులయినను యోగ్యులుగాక యసద్విషయములకుఁ దావిచ్చి యజ్ఞానప్రభాపటలముచేఁ బ్రకాశించు వారు స్త్రీలనికూడ స్ఫురించుచున్నది. కావున శీలమును నిలిపిన సతులు ధర్మార్థకామములచేఁ బతులకు సాధనభూతలై మోక్షమార్జించుట కనేకావకాశములు గలవు.

శ్లో. కార్యేషు దాసీ కరణేషు మంత్రీ స్నేహేచ లక్ష్మీః క్షమయా ధరిత్రీ భోజ్యేషుమాతా శయనేచవేశ్యా షట్కర్మయుక్తా ఖలుధర్మపత్నీ

ధర్మపత్ని గృహసంబంధి సర్వకార్యములు నెఱవేర్చుటలో దాసికంటెను నెక్కువగాఁ బనిచేయవలెను. ఆలోచనలో మంత్రితో సమానముగా భర్తకు సలహా నీయవలె; స్నేహములో లక్ష్మితోసమానముగాను (లక్ష్మి చేతనున్న సర్వముఁ గరతలామలకమగును) శాంతిలో భూమిగదా త్రొక్కినను నుమిసినను నపరిశుద్ధము చేసినను ద్రవ్వినను నెవ్విధముగ నోర్పుతో నుండునో అవ్విధముననే కష్టనిష్ఠురములకుఁదగు నోర్పుతో నునుండవలెను. భర్తకు భోజనమిడునపు డనుకూలమై రుచ్యములగు పదార్థములఁ దల్లి యేవిధముగా సమకూర్చునో యటులే తానుగూడ సమకూర్పవలయును. శయనాదులందు సర్వాలంకార యుతయై భర్త కనురాగముఁ జేకూర్చినదే ధర్మపత్ని యనఁబరఁగు. సూ॥ యథర్షి శిఖా నిదధాతి, యథావైషాం కులధర్మస్స్యాత్॥ ఏదేశీయు లేమతమువారో యేవర్ణము వారో వారికిఁ దగుపూర్వాచారములుగలవారుగనే యుండవలెను. పూర్వాచారములనఁగాఁ జాలు పూల లేనివాని నాచరించుటయనిమాత్రము కాదు. ప్రతివారికి దేశాచారముఁ గులాచారము గ్రామాచారము మతాచారము నని నాల్గు విధములగు నాచారములు. ఆచారమనఁగా బాగుగా నాచరింపఁదగినది. ఆచారమునకు నారోగ్యమునకు ధర్మశాస్త్రమునకుఁ జాల దగ్గఱ. పూర్వులకంటెను మనము తెలివితేటలుగలవార మనుకొనుట గొప్ప పొరఁబాటు. పూర్వులకుఁ బూర్వాపరవిమర్శజ్ఞాన ముండెడిది. కాలచర్య బాగుగాఁ దెలిసి యెప్పటి కెవ్విధముగ నాచరింపవలయునో దానిని దరగతులప్రకారము గ్రంథములం దుదాహరించిరి. కలౌ పారాశరాః స్మృతాః॥ అని యున్నది. కలియుగమునఁ బరాశరమతానుసార మాచరింపవలెను. దాని ననుసరించియే యన్నివిధములగు లాపాయంట్లు నములులో సూచఁబడి ప్రభుత్వమువారిచే హిందూలాయని వ్యవహరింపఁబడుచున్నది.

ప్రకృతములోఁ బ్రధానముగా వాడుకలోనున్న కట్టు బొట్టు జుట్టుల విషయ మాలోచింపవలయును. ఇవి యెక్కొక్క దేశమువారు మతములవారు వాడుదురు.

జుట్లు: ప్రాఙ్శిఖ, దక్షిణశిఖ, పశ్చిమశిఖ యందఙ్శిఖ, మధ్యశిఖ. కట్లు: పింజ కట్టు గూడకట్టు, కాసెకట్టు. బొట్లు: నిలువుబొట్టు, అడ్డబొట్టు, గుండ్రబొట్టు చంద్రవంక బొట్టు, కనుబొమబొట్టు, కళ్యాణపుబొట్టు. ఇట్టివిధములు దేశమును మతమును జాతిని దెలియఁజేయును. స్వధర్మముల విడనాడి పరధర్మముల స్వీకరించి తన్మతావలంబులై యితర దురభ్యాసములకు లోనైనందున సోదరసోదరీమణులు స్వారాజ్యములు గావలయు నని, స్వతంత్రహక్కులుకావలయునని సంస్కర్తలై నూతనసంస్కారముల (బిల్లులు) ప్రవేశపెట్టువారు బయలుదేఱిరి. కాని భారతదేశము కర్మభూమిగాని (వాత్స్య) అకర్మ భూమి గాదు. మన జన్మపుహక్కును విడనాడి పరులహక్కును గోరుట "సిద్ధమన్నం పరిత్యజ్య భిక్షా మటతి దుర్మతిః" అనునట్లగునో మఱేమగునో యోజించిన వీరి శేముషీ చాతుర్యము తేటతెల్లము గాకమానదు. దేశియు లేమశస్థు లేనూచారములకు లోనై యుండిరో యదే వృద్ధాచారము. తనకుఁ బూర్వులు దేశీయులు మతస్థులు నేవి బాగుగ నాచరించియుండిరో యదే వృద్ధాచారము. ఈయాచారము తత్కాలోచిత దేశపాత్ర ముల ధర్మముల సూచించును. ఆచారమనఁగా బాగుగ నాచరింపఁబడినదని యర్థము.

ఆచారముగ నున్నదే నాగరకత. నూతనాచారములకు సంస్కారములకు నలవడుట నాగరకత కాదు. నవనాగరకత నష్టదాయకము. సౌఖ్యము ముందు సూచించినను బుద్ధితో నాలోచించినతరువాతఁగాని కొంత గడచినపిదపఁ గాని బాధలకు లోనగుట యథార్థము. ప్రస్తుతము మన భారతసోదరసోదరీమణులు నవనాగరకతకు లోనైనందున సొంతహక్కుల కితరుల యాచింపవలసివచ్చినది. ఎప్పుడు స్వధర్మానుపాలనము పరధర్మ సహనము బలమగునో యట్టినాఁడే ధన్యులము; అట్టివారే ధన్యులు; స్త్రీలకుఁ గూడని విధులు శాస్త్రమున నిట్లు వ్రాయఁబడెను.

శ్లో. స్వాతంత్ర్యం పితృమందిరే నివసతిః యాత్రోత్సవే సంగతిః
గోష్ఠీ పూరుషసన్నిధా వనియమో వాసో విదేశే తథా
సంసర్గస్సహ పుంశ్చలీభి రసకృ ద్వృత్తే ర్నిజాయాః క్షతిః
పత్యు ర్వార్ధక మీర్షితం ప్రవాసనం నాశస్య హేతు స్త్రియాః.

మఱియు, కామశాస్త్రపారీణుండగు జయదేవమహాకవి.

శ్లో. పానం దుర్జనసంసర్గః పత్యాచ విరహోటనమ్
స్వప్నశ్చాన్యగృహే వాసః నారీణామ్ దూషణాని షట్॥

సర్వస్వతంత్రాభిలాష తండ్రిగృహమునందే నివసించుట యుత్సవములు నూరే గింపులలో పాల్గొనుట పురుషసమీపమున (సాంకేతిక) సాంసారికగోష్ఠియు భర్త గురువు తలి దండ్రులు మొదలగు పెద్దలు వేదశాస్త్రములు చెప్పినమాట నుల్లంఘించుట యొంట రిగాఁ బరదేశ గ్రామగృహములందు నివసించుట దుర్వృత్తిగల స్త్రీతో సహవాసము

స్వప్రవృత్తి వదలుట పరమతావలంబనము భర్తను వార్ధక్యముగోరుట యెల్లప్పుడును నీర్ష్యాసూయలతో నుండుట నవ్యద్యూతపానములయం దాసక్తి భర్తను విడిచి (పరస్థలముల లోను) భుజించుట మొదలగు గుణములుంగల స్త్రీలు తాము చెడునది గాక సజాతీయులను గులజ్ఞలను గూడ దూషితలఁ జేయుదురని.

శ్లో. స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః
సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ॥

అని గీతలో సెలవిచ్చియున్నారు. ఇప్పుడు స్వమతదేశ ధర్మావలంబనమువలన నష్టమేమి? పరమతస్వీకారమువలన లాభమేమి? పూర్వకాలమువా రుపదేశించిన దెందుకు గ్రహింపలేదు? అనునొకటి తోఁచనోఁపు. ఇక్కాలమునఁ బాశ్చాత్యవిద్యాప్రావీణ్యము నొంది పరమతానుయాయులగు పురుషుల వేషభాషల ననుసరించియే మన నారీమణులు గూడ నాటకములలోను సినీమాలలోను సర్కసులలోను బహిరంగసభలలోను బాల్గొను చున్నారు. స్వీయులే పనులు సెలవేర్చుచుండిరో వారు నాపనులే యాచరించుచుండిరి. పూర్వుల కిట్టి యసంపర్భములు లేనందుననే యొక సతీమణి త్రిమూర్తులను శిశువులుగా మార్చి యుయ్యాలలోఁ నూఁచుచు శ్రీవాగీశ్వరులు ప్రార్థింపఁగా భర్తలనిచ్చి వారి యనుగ్రహామువలనఁ ద్రిమూర్త్యాత్మకుండగు శ్రీదత్తాత్రేయయోగీశ్వరుని గనెను. మఱొక పతివ్రత తనభర్తప్రాణములఁ గాపాడుటకొఱకు సూర్యోదయము కాకుండ శపించి సకలదేవగణప్రార్థితయై యగునటు లనుగ్రహించి భర్తను సజీవుని జేసికొనియె. మఱొక నారీమణి యమలోకమున కరిగి తన యత్తమామల కంధత్వవిముక్తియు రాజ్యప్రాప్తిని దండ్రికి సుపుత్రప్రాప్తియు నగునటుల వరములఁ బడసి భర్తను బునర్జీవితుఁ జేసెను. మఱొక పతివ్రత తన ప్రతినప్రకార మరణ్యవాసము భరించి రాక్షసకులమును నశింపఁ జేసెను. ఇవ్విధముగ నెందఱో పతివ్రతారత్నములు భర్తనే దైవముగా భావించి యిహపరసౌఖ్యములఁ జూఱగొని మృతజీవులయిరి. వీరికి వ్యతిరేకాచరణగలవారు జీవన్మృతలని వేఱె చెప్పవలయునా? ప్రకృతిమూలముననే లోకము విస్తరిల్లినది. తన్మూలముననే నాశమొందనున్నవి. ప్రకృతిసంబంధము లేనిది లోకమం దేదియునులేదు. ప్రకృతిపురుషుల కన్యోన్యాశ్రయము గలదు. త్రిమూర్తులుగూడ దమభార్యలకు స్వాతంత్ర్యమిచ్చిరి. మన మెందుల కీయఁగూడదని ప్రశ్న- వారి స్వాతంత్ర్యము లోకోపకారముకొఱకు. నవవిధభక్తులచే సత్కరింపుచు భర్త్రాజ్ఞ శిరసావహించుట కుపకరించినది. ఒకవేళఁ గొన్ని సమయములలో వ్యతిరేకింప సమకట్టినను భర్తృసేవామాహాత్మ్యము చేననుకూలమయ్యెడిది. మన మజ్ఞానమహోదధిలో మునిఁగి దరిఁజేరలేక యున్నవారము. వా రన్యోన్యాశ్రితులై లోకమున కనేకవిధములుగ జ్ఞానోపదేశ మొనర్చిరి. మనకు వారికి హస్తిమశకాంతరము గలదు.

ఒకప్పుడు శ్రీశంకరాచార్యస్వామివారు పరమేశ్వరినిగూర్చి యివ్విధమున స్తోత్రముఁ జేసెను.

శ్లో. చితాభస్మా లేపో గరళ మశనం దిక్పటధరో
జటాధారీ కంఠే భుజగపతిహారీ పశుపతిః
కపాలీ భూతేశో భజతి జగదీశై కపదవీం
భవాని! త్వత్పాణిగ్రహణపరిపాటీఫల మిదమ్॥

ఓపరమేశ్వరీ! ఈశ్వరుఁడు బీదరికమనుభవించెను. పరిశుద్ధమగు గోమయభస్మము లేమిఁజేసి శ్మశానవాటికలోఁ జితాభస్మము ధరించె. తినుటకుఁ దిండి లేక విషముఁద్రావె, ధరించుటకు వస్త్రములు లేక దిక్కులనే వస్త్రములుగా ధరించినాఁడు. శిరస్సున కలంకారములు లేమింజేసి జడలను ధరించినవాఁడు. కంఠమునకు హారములులేక సర్పముల ధరించె. భిక్షమెత్తికొనుటకు సొరకాయబుఱ్ఱయైనను లేక తలపుఱ్ఱనే భిక్షాపాత్రగా స్వీకరించె. ఏలుటకు గ్రామపట్టణాదులు లేక పెనుభూతముల కధిపతిగానుండెను. ఇప్పుడు నీపాణిగ్రహణమహిమచే జగదీశ్వరపదవిని స్వీకరించి శక్తియుతుఁడై బ్రహ్మాండంబంతయు నేలుచుండెను. నీమహత్త్వవాఙ్మనసాగోచరమయ్యెడిని. ఈశ్వరుఁడు నిర్వికల్పసమాధిలో నున్నపుడు నిష్కళుఁడై యుండెను. సవికల్పసమాధిలో నున్నతఱి సకళుఁడై ప్రభవిష్ణుఁడాయెనని యభిప్రాయము. కావున ధర్మపత్ని శీలమే పురుషభాగ్యమున కాధారము. ఇంకను వైదికాచారములో-

శ్లో. పురుషస్తు లలాటేచ కుంకుమం ధారయేత్సదా
సువాసినీ భ్రువోర్మధ్యే భస్మధారణ మాచరేత్
గౌరీసంపత్తదా లభ్యా పురుషస్య మహేశ్వరాత్
నోచేత్తథా దురాచార ఉచ్యతే మంత్రవేదిభిః॥

స్త్రీపురుషులు లలాటశూన్యులుగా నుండిన నమంగళము గానఁ గుంకుమ విభూతులను ధరించవలెను. పురుషులు భస్మము పైన ధరించి కనుబొమల నడుమఁ గుంకుమ ధరించవలెను. స్త్రీలు పైనఁ గుంకుమ ధరించి కనుబొమలమధ్య భస్మధారణముఁ జేసినఁ బురుషుల కీశ్వరానుగ్రహము స్త్రీలకుఁ బరమేశ్వరి యనుగ్రహముఁ గల్గును. కాన శ్రేయోదాయకమగు నీవిషయము పూర్తిగా నాచరించి సత్ఫలము నొందనగును.

ప్రపంచమున కా పురాణదంపతులు తలిదండ్రులు గాన వారి యనుగ్రహము నొందుట భారతభూమిని జన్మించినదానికి ఫలము. భరతఖండవాసులగు మన సోదరీమణులు శీలమును నిలుపుకొని సత్కర్మ లాచరించి పూర్వకాలమందలి పతివ్రతారత్నము లెవ్విధమున దిగంతవిశ్రాంతకీర్తి గణించిరో యవ్విధముననే దేశాభ్యుదయమునకు స్వమతాభ్యున్నతికి నాత్మసామ్రాజ్యమునకు నైకమత్యమునకుఁ దమసామర్థ్యము సక్రమముగాఁ జూపుదురుగాక యని పరమేశ్వరుని బ్రసాదింపఁ బ్రార్థించుచున్నాను.

బుద్ధ్యా తదనుభవేన సదూప్రిహా వర్తంతే తా ఉ తాఅపి స్త్రియః మే మతే పుంస ఆహుః బ్రహ్మవిదః పురుషా న్కథయంతి ఇతి.

లోకమునఁ బ్రసిద్ధలగు స్త్రీలు సద్గురుకటాక్షవీక్షణమున నలవడిన సద్వస్తువిచారణ గలవారును వస్తువుయొక్క యనుభవముచే మంచిచెడ్డలు తెలిసి సత్స్వరూపులుగానున్న వారును యోగ్యమగు నాచరణగలవారు పురుషులని యర్థము. మఱియుఁబురుషులయినను యోగ్యులుగాక యసద్విషయములకుఁ దావిచ్చి యజ్ఞానప్రభావటలముచేఁ బ్రకాశించు వారు స్త్రీలనికూడ స్ఫురించుచున్నది. కావున శీలమును నిలిపిన సతులు ధర్మార్థకామములచేఁ బతులకు సాధనభూతలై మోక్షమార్జించుట కనేకావకాశములు గలవు.

శ్లో. కార్యేషు దాసీ కరణేషు మంత్రీ స్నేహేచ లక్ష్మీః క్షమయా ధరిత్రీ భోజ్యేషుమాతా శయనేచవేశ్యా షట్కర్మయుక్తా ఖలుధర్మపత్నీ

ధర్మపత్ని గృహసంబంధి సర్వకార్యములు నెఱవేర్చుటలో దాసికంటె నెక్కువగాఁ బనిచేయవలెను. ఆలోచనలో మంత్రితో సమానముగా భర్తకు సలహా నీయవలె; స్నేహములో లక్ష్మితో సమానముగాను (లక్ష్మి చేతనున్న సర్వముఁ గరతలామలకమగును) శాంతిలో భూమిగదా త్రొక్కినను నుమిసినను నపరిశుద్ధము చేసినను ద్రవ్వినను నెట్టిధముగ నోర్పుతో నుండునో అట్టిధముననే కష్టనిష్ఠురములకుఁదగు నోర్పుతో నునుండవలెను. భర్తకు భోజనమిడునపు డనుకూలమై రుచ్యములగు పదార్థములఁ దల్లి యేవిధముగా సమకూర్చునో యటులే తానుగూడ సమకూర్పవలయును. శయనాదులందు సర్వాలంకార యుతయై భర్త కనురాగముఁ జేకూర్చినదే ధర్మపత్ని యనఁబరఁగు. సూ॥ యథర్షి శిఖా నిదథాతి, యథావైషాం కులధర్మస్స్యాత్॥ ఏదేశీయు లేమతమువారో యేవర్ణమువారో వారికిఁ దగుపూర్వాచారములుగలవారుగనే యుండవలెను.పూర్వాచారములనఁగాఁ జాలు మూల లేనివాని నాచరించుటయనిమాత్రము కాదు. ప్రతివారికి దేశాచారముఁ గులాచారము గ్రామాచారము మతాచారము నని నాల్గు విధములగు నాచారములు. ఆచారమనఁగా బాగుగా నాచరింపఁదగినది. ఆచారమునకు నారోగ్యమునకు ధర్మశాస్త్రమునకుఁ జాల దగ్గఱ. పూర్వులకంటెను మనము తెలివిటేటలుగలవార మనుకొనుట గొప్ప పొరఁబాటు. పూర్వులకుఁ బూర్వాపరవిమర్శజ్ఞాన ముండెడిది. కాలచర్య బాగుగాఁ దెలిసి యెప్పటి కెట్టిధముగ నాచరింపవలయునో దానిని దరగతులప్రకారము గ్రంథములం దుదాహరించిరి. కలౌ పారాశరా స్మృతాః॥ అని యున్నది. కలియుగమునఁ బరాశరమతానుసార మాచరింపవలెను. దాని ననుసరించియే యన్నివిధములగు లాపాయంట్లు నములులో నుంచఁబడి ప్రభుత్వమువారిచే హిందూలాయని వ్యవహరింపఁబడుచున్నది.

ప్రకృతములోఁ బ్రధానముగా వాడుకలోనున్న కట్టు బొట్టు జుట్టుల విషయమాలోచింపవలయును. ఇవి యొక్కొక దేశమువారు మతములవారు వాడుదురు.

జుట్లు: ప్రాక్ఛిఖ, దక్షిణశిఖ, పశ్చిమశిఖ యుదక్ఛిఖ, మధ్యశిఖ. కట్లు: పింజ కట్టు గూడకట్టు, కాసెకట్టు. బొట్లు: నిలువుబొట్టు, అడ్డబొట్టు, గుండ్రబొట్టు చంద్రవంక బొట్టు, కనుబొమబొట్టు, కళ్యాణపుబొట్టు. ఇవ్విధములు దేశమును మతమును జాతిని దెలియఁజేయును. స్వధర్మముల విడనాడి పరధర్మముల స్వీకరించి తన్మతావలంబులై యితర దురభ్యాసములకు లోనైనందున సోదరసోదరీమణులు స్వరాజ్యములు గావలయు నని, స్వతంత్రహక్కులుకావలయునని సంస్కర్తలై నూతనసంస్కారముల (బిల్లులు) ప్రవేశ పెట్టువారు బయలుదేఱిరి. కాని భారతదేశము కర్మభూమిగాని (వ్రాత్య) అకర్మ భూమి గాదు. మన జన్మప్రహక్కును విడనాడి పరులహక్కును గోరుట "సిద్ధమన్నం పరిత్యజ్య భిక్షా మటతి దుర్మతిః" అనునట్లగునో మఱేమగునో యోజించిన వీరి శేముషి చాతుర్యము తేటతెల్లము గాకమానదు. దేశీయు లేమతస్థు లేయాచారములకు లోనై యుండిరో యదే వృద్ధాచారము. తనకుఁ బూర్వులు దేశీయులు మతస్థులు నేది బాగుగ నాచరించియుండిరో యదే వృద్ధాచారము. ఈయాచారము తత్కాలోచిత దేశపాత్రముల ధర్మముల సూచించును. ఆచారమనఁగా బాగుగ నాచరింపఁబడినదని యర్థము.

ఆచారముగ నున్నదే నాగరకత. నూతనాచారములకు సంస్కారములకు నలవడుట నాగరకత కాదు. నవనాగరకత నష్టదాయకము. సౌఖ్యము ముందు సూచించినను బుద్ధితో నాలోచించినతరువాతఁగాని కొంత గడచినపిదపఁ గాని బాధలకు లోనగుట యథార్థము. ప్రస్తుతము మన భారతసోదరసోదరీమణులు నవనాగరకతకు లోనైనందున సొంతహక్కుల కితరుల యాచింపవలసివచ్చినది. ఎప్పుడు స్వధర్మానుపాలనము పరధర్మ సహనము బలమగునో యట్టినాఁడే ధన్యులము; అట్టివారే ధన్యులు; స్త్రీలకుఁ గూడని విధులు శాస్త్రమున నిట్లు వ్రాయఁబడెను.

శ్లో. స్వాతంత్ర్యం పితృమందిరే నివసతిః యాత్రోత్సవే సంగతిః
గోష్ఠీ పూరుషసన్నిధౌ వనియమో వాసో విదేశే తథా
సంసర్గస్సహ పుంశ్చలీభి రసకృ ద్వృత్తే ర్నిజాయాః క్షతిః
పత్యు ర్వార్ధక మీర్షితం ప్రవాసనం నాశస్య హేతు స్త్రియాః.

మఱియు, కామశాస్త్రపారీణుండగు జయదేవమహాకవి.

శ్లో. పానం దుర్జనసంసర్గః పత్యాచ విరహోటనమ్
భుక్తిశ్చాన్యగృహే వాసః నారీణామ్ దూషణాని షట్॥

సర్వస్వతంత్రాభిలాష తండ్రిగృహముననే నివసించుట యుత్సవములు నూరే గింపులలో పాల్గొనుట పురుషసమీపమున (సాంకేతిక) సాంసారికగోష్ఠియు భర్త గురువు తలి దండ్రులు మొదలగు పెద్దలు వేదశాస్త్రములు చెప్పినమాట నుల్లంఘించుట యొంట రిగాఁ బరదేశ గ్రామగృహములందు నివసించుట దుర్వృత్తిగల స్త్రీతో సహవాసము

స్వవృత్తి వదలుట పరమతావలంబనము భర్తకు వార్ధక్యముఁగోరుట యెల్లప్పుడును నీర్ష్యాసూయలతో నుండుట నవ్వ ద్యూతపానములయం దాసక్తి భర్తనువిడిచి (పరస్థలములలోను) భుజించుట మొదలగు గుణములుగల స్త్రీలు తాము చెడునది గాక సజాతీయలను గుల జ్ఞలనుగూడ దూషితలఁ జేయుదురని.

శ్లో. స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః
సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్యచ॥

అని గీతలలో సెలవిచ్చియున్నారు. ఇప్పుడు స్వమతదేశ ధర్మావలంబనమువలన నష్టమేమి? పరమతస్వీకారమువలన లాభమేమి? పూర్వకాలమువా రుపదేశించిన దెందుకు గ్రహింపలేదు? అనునొకటి తోఁచనోఁపు. ఇక్కాలమునఁ బాశ్చాత్యవిద్యాప్రవీణ్యము నొంది పరమతానుయాయులగు పురుషుల వేషభాషల ననుసరించియే మన నారీమణులు గూడ నాటకములలోను సినీమాలలోను సర్కసులలోను బహిరంగసభలలోను బాల్గొనుచున్నారు. స్వీయ లేపనలు సెలవేర్చుచుండిరో వారునాపనులే యాచరించుచుండిరి. పూర్వుల కిట్టి యసందర్భములు లేనందుననే యొక సతీమణి త్రిమూర్తులను శిశువులుగా మార్చి యుయ్యాలలోఁ నూఁచుచు శ్రీవాగీశ్వరులు ప్రార్థింపఁగా భర్తలనిచ్చి వారి యనుగ్రహమువలనఁ ద్రిమూర్త్యాత్మకుండగు శ్రీదత్తాత్రేయయోగీశ్వరుని గనెను. మఱొక పతివ్రత తనభర్తప్రాణములఁ గాపాడుటకై యరుణ సూర్యోదయము కాకుండ శపించి సకలదేవగణప్రార్థితయై యగునటు లనుగ్రహించి భర్తను సజీవుని జేసికొనియె. మఱొక నారీమణి యమలోకమున కరిగి తన యత్తమామల కంధత్వవిముక్తియు రాజ్యప్రాప్తిని దండ్రికి సుపుత్రప్రాప్తియు నగునటుల వరములఁ బడసి భర్తను బునర్జీవితుఁ జేసెను. మఱొక పతివ్రత తన ప్రతినప్రకార మరణ్యవాసము భరించి రాక్షసకులమును నశింపఁ జేసెను. ఇవ్విధముగ నెందఱో పతివ్రతారత్నములు భర్తనే దైవముగా భావించి యిహపరసౌఖ్యములఁ జూఱగొని మృతజీవులయిరి. వీరికి వ్యతిరేకాచరణగలవారు జీవన్మృతలని వేఱే చెప్పవలయునా? ప్రకృతిమూలముననే లోకము విస్తరిల్లినది. తన్మూలముననే నాశమొందనున్నది. ప్రకృతిసంబంధము లేనిది లోకమం దేదియును లేదు. ప్రకృతిపురుషుల కన్యోన్యాశ్రయము గలదు. త్రిమూర్తులుగూడ దమభార్యలకు స్వాతంత్ర్యమిచ్చిరి. మన మెందుల కీయఁగూడదని ప్రశ్న- వారి స్వాతంత్ర్యము లోకోపకారముకొఱకు. నవవిధభక్తులచే సత్కరింపుచు భర్త్రాజ్ఞ శిరసావహించుట కుపకరించినది. ఒకవేళఁ గొన్ని సమయములలో వ్యతిరేకంప సమకట్టినను భర్తృసేవామాహాత్మ్యము చే ననుకూలమయ్యెడిది. మన మజ్ఞానమహోదధిలో మునిఁగి దరిఁజేరలేక యున్నవారము. వా రన్యోన్యాశ్రితులై లోకమున కనేకవిధములుగ జ్ఞానోపదేశ మొనర్చిరి. మనకు వారికి హస్తిమశకాంతరము గలదు.

ఒకప్పుడు శ్రీశంకరాచార్యస్వామివారు పరమేశ్వరినిగూర్చి యివ్విధమున స్తోత్రముఁ జేసెను.

శ్లో. చితాభస్మాలేపో గరళ మశనం దిక్పటధరో
జటాధారీ కంఠే భుజగపతిహారీ పశుపతిః
కపాలీ భూతేశో భజతి జగదీశైకపదవీం
భవాని! త్వత్పాణిగ్రహణపరిపాటీఫల మిదమ్॥

ఓపరమేశ్వరీ! ఈశ్వరుఁడు బీదరికమనుభవించెను. పరిశుద్ధమగు గోమయభస్మము లేమిఁజేసి శ్మశానవాటికలోఁ జితాభస్మము ధరించె. తినుటకుఁ దిండి లేక విషముఁద్రావె, ధరించుటకు వస్త్రములు లేక దిక్కులనే వస్త్రములుగా ధరించినాఁడు. శిరస్సున కలంకారములు లేమింజేసి జడలను ధరించినవాఁడు. కంఠమునకు హారములులేక సర్పముల ధరించె. భిక్షమెత్తికొనుటకు సొరకాయబుఱ్ఱయైనను లేక తలపుఱ్ఱనే భిక్షాపాత్రగా స్వీకరించె. ఏలుటకు గ్రామపట్టణాదులు లేక పెనుభూతముల కధిపతిగానుండెను. ఇప్పుడు నీపాణిగ్రహణమహిమచే జగదీశ్వరపదవిని స్వీకరించి శక్తియుతుఁడై బ్రహ్మాండంబంతయు నేలుచుండెను. నీమహత్త్వజ్ఞానసాగోచరమయ్యెడిని. ఈశ్వరుఁడు నిర్వికల్పసమాధిలో నున్నపుడు నిష్కళుఁడై యుండెను. సవికల్పసమాధిలో నున్నతఱి సకళుఁడై ప్రభవిష్ణుఁడాయెనని యభిప్రాయము. కావున ధర్మపత్ని శీలమే పురుషభాగ్యమున కాధారము. ఇంకను వైదికాచారములో-

శ్లో. పురుషస్తు లలాటేచ కుంకుమం ధారయేత్సదా
సువాసినీ భ్రువోర్మధ్యే భస్మధారణ మాచరేత్
గౌరీసంపత్తదా లభ్యా పురుషస్య మహేశ్వరాత్
నోచేత్తథా దురాచార ఉచ్యతే మంత్రవేదిభిః॥

స్త్రీపురుషులు లలాటశూన్యులుగా నుండిన నమంగళము గానఁ గుంకుమ విభూతులను ధరించవలెను. పురుషులు భస్మము పైన ధరించి కనుబొమల నడుమఁ గుంకుమ ధరించవలెను. స్త్రీలు పైనఁ గుంకుమ ధరించి కనుబొమలమధ్య భస్మధారణముఁ జేసినఁ బురుషుల కీశ్వరానుగ్రహము స్త్రీలకుఁ బరమేశ్వరి యనుగ్రహముఁ గల్గును. కాన శ్రేయోదాయకమగు నీవిషయము పూర్తిగా నాచరించి సత్ఫలము నొందనగును.

ప్రపంచమున కా పురాణదంపతులు తలిదండ్రులు గాన వారి యనుగ్రహము నొందుట భారతభూమిని జన్మించినదానికి ఫలము. భరతఖండవాసులగు మన సోదరీమణులు శీలమును నిలుపుకొని సత్కర్మ లాచరించి పూర్వకాలమందలి పతివ్రతారత్నము లెవ్విధమున దిగంతవిశ్రాంతకీర్తి గణించిరో యవ్విధముననే దేశాభ్యుదయమునకు స్వమతాభ్యున్నతికి నాత్మసామ్రాజ్యమునకు నైకమత్యమునకుఁ దమసామర్థ్యము సక్రమముగాఁ జూపుదురుగాక యని పరమేశ్వరుని బ్రసాదింపఁ బ్రార్థించుచున్నాను.

—• యౌవననింద •—

ఉ. అంత నరుండు బాల్యపు టనర్థము లెట్టులొ దాఁటి సంభ్రమా
క్రాంతహృదంతరుండయి నికామసుఖానుభవాభిలాష న
త్యంతము సంతసించుచును యౌవనపర్వత మెక్కి దూషిత
స్వాంతత సంచరించు వినిపాతమునందుటకే మునీశ్వరా ! 209

తే. అం దనంతవిలాసమై యనవరతముఁ
జంచలం బగునిజమానసమునఁ బొడము
వివిధవృత్తుల కగ్గమై వివశుఁ డగుచు
నొక్క దుఃఖంబు దాఁటి మఱొండు గాంచు. 210

క. హృదయబిలాంతస్స్థిత మగుమదనపిశాచమ్ము సంభ్రమప్రదమై తగఁ
బొదువఁగఁ బరతంత్రత కాస్పదమై బహుపరిభవములపా లగుచుండుఁగా.

వ. ఇంతియ కాక 212

తే. యౌవనాప్తిని నరు చిత్త మవశ మగుచుఁ
జంచలపుఁ జింతలకుఁ జూచ్చు స్వైరగతుల
అర్భకులచేత నిడిన సిద్ధాంజనంబు
వారిదృష్టి కనావృతుల్ జూచుచుగతి. 213

తే. తరుణిమంబునఁ గామచింతలకుఁ జిక్కి
యవశుఁ డగునరుఁ బట్టి రాగాదిదుష్ట
దోషములు పెక్కురీతులఁ ద్రుంచుచుండు
దానిచేతనె యవి దోహదంబు నొంది. 214

క. నారకబీజంబును విస్తారభ్రమదంబు నయిన తరుణతచే నె
వ్వారలు చెడిపోకుందురు వా రితరస్థితులఁ జెడమి వాస్తవముసుమీ.

తే. చిత్రవృత్తాంతసంచయాంచితము వివిధ
రసమయం బగుయౌవనారణ్యభూమి
నెవఁడు నిరపాయతఁ దరియింపఁజాలు
నాతఁడే ధీరమానవుం డనఁగఁ జెల్లు 216

వ. మునీంద్రా! విద్యుత్పుంజంబురీతి నిమేషభాసురాకారంబును ఘన
గర్జితారవంబును నై వెలుంగుచు, మదిరామదవిలాసంబులీల మధు
రంబును దిక్తంబును దోషబహులంబును నై విలసిల్లుచు, స్వప్నాంగ

నాసంగంబుభంగి నసత్య మయ్యును సత్యసంకాశంబై యచిరకాల
విప్రలంభప్రదం బగుచు, గంధర్వనగరంబుచందంబున సర్వమానవు
లకు క్షణమాత్రమనోహారం బగుచు, వేశ్యాసంగమంబు తెఱంగున
నాపాతరమణీయంబును సద్భావరహితంబును నగు యౌవనంబు
నాకు రుచింపదు. మహోత్పాతంబు లెల్లఁ గల్పాంతంబున బొడ
సూపునట్లు సర్వదుఃఖదంబులగు సకలసమారంభంబు లీతారుణ్యం
బునం దారసిల్లు 217

తే ఘనతరాంతస్తమంబును గలుగఁజేయు
యౌవనాజ్ఞానయామిని యలమువేళ
భైరవాకారుఁడైన నీశ్వరుఁడునైన
భయమునందుట నిక్కమ్ము పరమహాని! 218

క. గురుతరయౌవనమోహము
సురుచిర మగుబుద్ధిఁ జెఱిచి శుభవర్తనముఁ
మఱపించి మహాభ్రమముఁ
నరులకుఁ గలిగించుఁజుమ్ము నరనుతచరితా! 219

క. కాంతావియోగజాతనిరంతరశోకాగ్ని హృదయమందు దహింపఁ
సంతాపమందు జంతువు కాంతారానలముచే నగంబువిధానఁ 220

క. అతిపావని యయ్యును వి
స్తృతయయ్యుఁ బ్రసన్నయయ్యు నెలఁబ్రాయమునఁ
మతికాలుష్యముఁ గాంచును
దతవర్షాసమయమందుఁ దటినివడువునఁ. 221

తే. అమితకల్లోలజాలభీమాకృతియగు
నాపగఁ గాలినడ దాఁటనగును గాని
తరుణతాశాలితరళమై తనరునట్టి
హృదయవృత్తి జయింపరా దేరికైన. 222

మ. అరరే! కామినిసోయగంబు! నడలీ రయ్యారె! మో ముద్దిరా!
ఉరువక్షోజయుగంబుపొంక మవురా! యోహో! విలాసంపు బి
త్తరిచూపుల్! జఘనంబు మే! లనుచుఁ జింతామగ్నుఁడై చాల జ
ర్జరతం గాంచు నరుండు యౌవనమునఁ రాత్రిందివమ్ముఁ మునీ! 223

తే. తరళతృష్ణార్తచిత్తుఁడౌ తరుణపురుషు
సుజను లొక జీర్ణతృణమట్లు చుల్కఁజూతు
రితరసద్గుణపుంజంబు లెన్నియున్న
గౌరవము సూప రింతయుఁగా గాధితనయ! 224

ఆ. గంధగజము నిత్యబంధనమ్మునఁజేసి
మద మడంగి రూపుమాయుకరణిఁ
బురుషు గౌరవంబు తరుణిమ కగ్గమై
సన్నగిలి నశించు సంయమీంద్ర! 225

మ. తతసంతాపమహీరుహంబులకుఁ గాంతారంబు, చింతామధు
వ్రతసంఘంబున కంబుజంబు, కువికల్పవ్రాత కల్లోలసం
తతికిన్ వార్ధి, దురాధిసంచయ శకుంతశ్రేణికిన్ నీడయై
అతిహేయంబగు యౌవనంబుపయి నేలా మోహముం జెందఁగన్!

చ. శ్రమపడి యూర్ణనాభి రుచిరంబుగ నల్లిన సాలెపట్టు దీ
వ్రమగు సమీర మొక్కట త్రుటిఁ బాడొనరించుగతిన్ బహుప్రయ
త్నము లొనరించి మానవుఁడు తా గడియించిన సద్గుణాలి నా
శన మొనరించు జవ్వనము సంయమినాథ! నిమేషమాత్రలోన్. 227

తే. ఇంద్రియములఁ గలంచి యనేకవిషయ
వాసనలఁ బెంచి సద్గుణపటలిఁ ద్రుంచి
దోషములఁ బెక్కు గలిగించి దుఃఖములను
ముంచు జనులను యౌవనంబు మునినాథ! 228

ఆ. జవ్వనంబు పేరి చందురుఁ డుదయింపఁ
దనుసరోజమందు మనసు తేటి
ఘనరజోవలిప్తగాత్రమై చిక్కి మో
హంబు నందుచుండు నమలచరిత! 229

క. కాయారణ్యోద్భూతంబౌ యౌవనపుష్పవల్లి యత్యుల్లసితం
బై యెంతయు మదయుతముం జేయు మనోభృంగమున్ విశిష్టగుణాఢ్యా!

చ. తనుమరుభూమియందు జనితంబగు యౌవనపుం మరీచికల్
గనుగొని చిత్తచంచలమృగంబులు పేరెము లెత్తి యింద్రియా

ర్థ నిచయగర్తముందుఁబడి తత్పదనిష్క్రమ మందలేక యం
దునె వసియించి నాశముగనున్ దుద కెవ్వరు నుద్ధరింపమిన్. 231

ఉ. కాన శరీరయామినికిఁ గౌముదినా విలసిల్లి జీవితాం
భోనిధి కూర్మిమాలయనఁ బొల్పెసలారుచు మానసాఖ్య పం
చానననేతకున్ సటలజాడఁ దనర్చెడు యౌవనంబుపై
మౌనివరేణ్య! నాకు నణుమాత్రము ప్రీతి జనింపకుండెడిన్. 232

తే. కాయజంగలమం దల్పకాలమాత్ర
ఫలితమైన శరత్తు జవ్వన మనంగ.
ఇది తిరంబంచు నమ్మిన హీనమతుల
ముదిమి సేతువు తోడ్తోడ మోసగించు. 233

ఆ. తరుణతాశుకంబు తనుపంజరంబును
విడిచి యెగిరిపోవు వేగిరంబె
నిమిషమాత్రలోన నిర్భాగ్యు చెయిజాఱి
మానికంబు మాయమైనరీతి. 234

తే. యౌవనం బున్నతస్థాన మధివసింపఁ
గోరికల్ చాలఁ జెలరేగి కూల్చు నరుని
మిట్ట నేగెడు శకటంబు నట్టె లాగి
పొగరుగుఱ్ఱాలు పడఁద్రోయుపగిది దోఁప. 235

క. దోషమయంబగు యౌవనదోషాతయ ముగువఱకును దుస్తరరాగ
ద్వేషపిశాచోల్లాసము దోషజ్ఞవరేణ్య! తగ్గదు రవంతేనిన్. 236

వ. కావున 237

క. ధీరుఁ డగువాఁడు వివిధవి
కారము క్షణభంగురంబుఁ గడుఁ దుచ్ఛము నౌ
తారుణ్యంబున నెట్టన
కారుణ్యముఁబూని విడువఁగావలయు మునీ! 238

ఆ. ఎఱిఁగియెఱిఁగి యిట్టి హీనయౌవనమునం
దరుసమందువారె నరపశువులు;
అట్టిమూఢు లచిరమందె పశ్చాత్తాప
మందవలసివచ్చు నఘవిదూర! 239

—: తల్లి పిల్లలను దీర్చవలసిన విధము. :—

ఆఁకలియైనపుడువలెనే యజీర్ణముకలిగి కడుపునొచ్చుచున్నను బిడ్డ లేడ్చెదరు. అట్టితరుణములఁ బిడుగునకును బియ్యమునకును నొకటే మంత్రమనునట్లు పాలిచ్చియుం జిఱుతిండిపెట్టియు నూఱడింపఁజూచిన వారిబాధ మఱింతకావచ్చును. నియమితకాలముననే యాహారమిచ్చువారి కిట్టిచిక్కులు కలుగవు. శిశువు లారోగ్యవంతులు కానిచోఁ గలుగువిచారము కన్నతల్లికే యెఱుకయగుఁ గాని యొరు లూహింపఁజాలరు. వయసునకుఁ దగినంతమాత్రము సారముగల యాహారము నొసంగుచుండుట శ్రేయస్కారి. అన్నముఁ బాలుఁ వేసవిని గొంచెము పెరుగును బండ్లును జేర్చి యిచ్చినఁ బసివారికి మంచి యాహారమగును. నేయి నధికముగ నుపయోగింపరాదు. ఎదిగినవారి శరీరమునకును దినమున కొకతులము నెయ్యికంటె నధిక మనవసరము. అంతకంటె నధికము నుపయోగించిన నది జీర్ణమగుట దుస్తరము. దీనింబట్టి పసివా రెంత నేయి జీర్ణించుకొనఁగలరో కనిపెట్టవలెను. పిల్లలకన్నము పెట్టునప్పుడు ముదన్వితులఁ గావించుట ముఖ్యమనుకొని వినోదపదార్థములఁ జూపియుఁ గథలఁ జెప్పియుఁ దెలియనట్లు చేసి వలసినదానికంటె నధికముగాఁ దినిపించుట కడు హానికరము. అట్టియలవాటువలన శిశువులు వాపిఁగొట్టులై సోమరిపోతులుఁ దిండిపోతులు నగుటయే కాక వారి కజీర్ణవ్యాధియు నంకురించును. అమర్చినపదార్థమునుండి వలసినంత స్వయముగఁ దీసికొని తినునటు లలవాటుచేయుట ముఖ్యము. ఇట్టియలవాటు కలిగించినకొలఁది వారు వలసినంత స్వయముగఁ దీసికొని తినెదరు. ఒకపూటఁ గడుపు నిండఁ దినకున్నను మఱుపూట నది పూర్తిచేసికొనఁగలరు. గ్రహించఁగలవారికి మాటలు చెప్పి నేర్పుట కార్యకారి. మధురపదార్థములును గారము గాటుఁ గల పదార్థములును బహుమితముగ నొసంగుచుండవలెను. మత్తుపదార్థములును మిగుల విలువగలపదార్థములు నొసంగుట మానవలెను. కాలోచితముగఁ గనిపెట్టి తినుబండారము లొసంగుచుండవలెను. ప్రాతర్భోజనమును రాత్రిభోజనమును దేలికగా నుండుట శ్రేయస్కారి. మధ్యాహ్నమపుడు బిట్టుగ భుజింపనగును. రాత్రులు నిద్రావస్థయందున్నపుడు మన యాహారకోశము మనము జాగ్రదవస్థయందున్నపుడువలెఁ జుఱుకుగాఁ బనిచేయక మందగించియుండును. కావునఁ బైన వివరించిన యాఱుగంటలవ్యవధి రాత్రికాలమునకుఁ జెల్లదు. రాత్రి తొమ్మిదిగంటల కనంతరమునను సూర్యోదయమునకుఁ బూర్వమును భుజించు నభ్యాసము రోగహేతువు. కొందఱుపిల్లలు సూపోదనాదులు కాంచినపుడెల్ల వలయునని పోరుపెట్టుదురు. అది వారి కలవాటు కానీయక తొలుదొల్త నివారించిన వారి కట్టితరుణముల మారాముచేయు నలవాటు కలుగకుండును. కొన్నిసారులు పెద్దలు వారికి లోఁబడినపిమ్మట వారిని లోఁబఱచుకొనుట దుస్సాధ్యము. వారి యిష్టప్రకారము జరగనంత వఱకును వా రేడ్చుచుండెదరు. ఎటులనేనివారి నోదార్చుటకుఁ బెద్దవారు లోఁబడుదురు. తుద కది యలవాటగును. బుద్ధితెలిసిన యనంతరము పిన్ననాఁటి మొండితనము నిశ్శేషము కాఁజాలదు. అతి సర్వత్ర వర్జయేత్తనియు నత్యధిక మమృతం విషమ్మనియు

లోకమున నొప్పుచుండు న్యాయముల బిడ్డతల్లు లెల్లప్పుడును స్మరించుచుండఁ దగినవి. ఇపుడు నేను జెప్పిన విషయ మెల్ల బహుసంగ్రహము. ప్రతివిషయముం గూర్చియుఁ బండితులగు పుణ్యపురుషులు వేలువేలుగ్రంథముల రచియించి మనవంటి సామాన్యులు వానిని జదివి బాగుపడఁగోరి తమ యనుభవముల నమూల్యరత్నములవలె నాపాత్రంబుల భద్రపఱచియున్నారు. కొంచెము శ్రద్ధచేసి వానిని జదివి యటులఁ బ్రవర్తించని లోపము మనదే కాని మఱియొకటి కాదు. మన వేణి నాయొద్దనుండినపుడు నీ వగుపడిన నీకడకు రావలెనని చేతు లందించుట గనిపెట్టితివా? తనయందు నీకున్నంత ప్రేమ నాకు లేదని యీశిశు వెఱుఁగునుగదా! నిజముగఁ ద మ్మెవరు ప్రేమించుచున్నారో యెవ రసహ్యించుకొనెదరో మాటలయినను రాకమున్న బిడ్డలు తెలిసికొనఁగలరుకదా! ఆశిశువు నాకడ నిలువదని యెవరనఁగలరో వా రాశిశువు నంతశ్శుద్ధిగఁ బ్రేమింపరని నిశ్చయముగఁ జెప్పవచ్చును. బిడ్డలు జనించిన మూడవదినమునుండియు లోకమును గ్రహింప నారంభించెదరు. కొందఱు తల్లిస్తన్యముం దప్ప నితరము నొల్లరు. ఇందువలన వారి కప్పటికే గ్రహణశక్తియు మనోనిశ్చయమును గలదని మనము తెలిసికొనఁగలము. తల్లిదండ్రుల ప్రవర్తనమే బిడ్డలకు మార్గదర్శి. తల్లిభాషయే బిడ్డ కబ్బినట్లు తల్లివర్తనమునే బిడ్డ లనుకరింతురు. శిశువులకు నీతిదాయకులలోఁ దల్లి ముఖ్యురాలు. తండ్రి దానికి సహాయకారి. మిత్రులు పోషకులు. బడిచదు వనుష్ఠానము. విద్యావతియు గుణవతియు నగు తల్లి వేయి గురువుల పెట్టు. తల్లి కలవాటగు మంచిమాటలుగాని చెడుమాటలుగాని బిడ్డలు వాడుదురు. తల్లి తనబిడ్డల నెటులఁ దిట్టునో బిడ్డ లోరులం గాని యనంతరము తమకు బిడ్డలు కలిగినప్పుడు వారిని గాని యామాటలతోడనే తిట్టెదరు. తలిదండ్రుల ప్రవర్తనమే శిశువులకు మహోపదేశమై మనంబున నిల్చి వారి ననుకరింపఁ జేయును. శిశుప్రవర్తనముం గూర్చి మఱియొకసారి సావకాశముగఁ జెప్పెదను. నేఁటి కిది చాలును.

(అనంతరము కొలఁదిదినములకు)

తే. గీ. ఎట్టివర్తన గలబిడ్డ లిష్ట మగునొ
అట్టితీరునఁ దలిదండ్రు లనవరతము
పట్టుదల గల్గి తమతమ వర్తనముల
తొలఁగనీయక మెలఁగంగవలయు నిలను.

మాతాపిత లేయేకార్యముల నెంతరహస్యముగ నెఱవేర్చినను శిశువు లది తమ యవ్యక్తస్థితియందుఁ గనిపెట్టి మనంబున నెక్కించియుంచి భావికాలమునఁ దామునునటు లనే సంచరించెదరు. శైశవమున వారిట్లు తెలిసికొను నవకాశము లేకున్నను వ్యక్తికలిగిన కొలఁదిని ముఖ్యముగఁ దమతలిదండ్రుల చరితల దాముద్భవించినకాలమునాఁటినుండియు నెఱుంగుట కవకాశము తటస్థించుచుండుట సహజము. ఉగ్గుపాలనాఁటనుండియుఁ బిల్లలు తమ పూర్వుల చరిత్రములు విని తాము నటులుండఁగోరుచుందురు. కావున వంశానుగత చరితము పూతమైనదిగ నుంచుట భావ్యన్నత్యకారకమని ప్రతికుటుంబినియు నెఱింగి

యుండవలెను. మనవర్తన మెటులనుండునో మన పిల్లలవర్తన మటులనే యుండునని తెలిసికొంటిమికదా! ఆవు చేను మేయుచుండిన దూడ గట్టున మేయనొల్లదనియుఁ గాక తాయని యఱచుచుండిన దానిపిల్ల కుంవోయని యఱవదనియు మన మెఱుంగుదుము. యథా పితా తథా సుతయనియు యథా మాతా తథా కన్యాయనియు సామెతలు కలవు. అందువలననే తలిదండ్రుల పోలికలు బుద్ధియు వాక్లక్షణమును దఱచుగ వారి పిల్లలందొప్పుచు నవియొకప్పు డధికముగఁ బైల్పడుచుండును. పిల్లలెప్పుడేని మార్గము తొలంగుచున్నట్లు తోఁచినఁ గనిపెట్టి సవరించుచు యుక్తమార్గము చూపుచుండిన నది విడిచి యన్యమార్గానువర్తులగువా రుండుట దుర్లభమని పెక్కు రనుభవవేత్తలు వక్కాణించియున్నారు. ప్రవర్తనమునుగూర్చి తగురీతిని గనిపెట్టకుండినను బోనిమ్మని కొన్నిసారు లుపేక్షించినను ననంతరము చక్కఁజేయుట దుష్కరము; కాని యుఁగ్గుపాలనాఁటినుండియు నీవిషయము నలక్ష్యము చేసినచో శిశువుల నమార్గవర్తుల నొనరించుట కడు సులభమని యందఱు నెఱుఁగుదురు. యుక్తాయుక్తవివేచనాశక్తి మనపిల్లలకుఁ గలుగువఱకు మన మిజాగ్రత్త కలిగియుండినచో ననంతరము వారు మార్గము తొలఁగఁజాలరు.

ఈనీతి లోకమున నెంతగ వెల్లడిఁజేసినను జాలనంత ముఖ్యమైనది. ఇప్పటి చిన్నపిల్లలే తరువాతితరమున లోకనాటకరంగమున వర్తించు పాత్రలగుచున్నారు. కావున నేఁడెందఱు తలిదండ్రులు నీతిమార్గముల నతిక్రమించక వర్తించఁగలరో భావికాలమున నన్నికుటుంబములు నీతిప్రవర్తనకలవగుట నిశ్చయము. ఇది సత్ప్రవర్తనగల సంతానము గోరువారెల్లరు ముందుగ నెఱుఁగఁదగిన పరమరహస్యము. సంతానము కలిగియుండుట కొన్నికుటుంబములవారి కానందప్రదముగ నుండుం గాని కొందఱికిమాత్ర మది సంతాపకరము కాకమానదు. అయుక్త ప్రవర్తనగల కుమారుఁడు తలిదండ్రులకు బరువు. సంసారమునం దెన్నిచిక్కులుండినను మంచివర్తనగల సంతాన మాకొఱంతలఁ గానరానీక తల్లిదండ్రుల కెప్పుడును సంతస ముదయింపఁజేయుచుండును. యుక్తప్రవర్తన మలవడుటకు జీవితకాల మంతయు నవసరమగుం గాని దుర్వర్తన మలవడుటకుఁ గొలఁదికాలమే చాలును. పసిపిల్లల ప్రవర్తనము చెఱచునది ముఖ్యముగ వారితల్లులే. వినుము. కొందఱు తల్లులు తా మెదియేని తప్పొనరించునప్పుడు మఱుగుపఱుపనెంచి వారి కది మఱియొకలాగునఁ దోఁచునటుల నటించియు నసత్యములు చెప్పియుఁ దమపిల్ల లనృతమువచించునటుల బోధించియుఁ దమ లోపములఁ గప్పిపుచ్చఁజూచెదరు. శిశువులు తప్పొనరించినపుడు తండ్రి దండించకుండఁ దప్పించుట కసత్యములు పల్కుదురు. ఇట్టితల్లు లాశిశువులకు శత్రుసమానలు. యోగ్యతగల తల్లి స్వయముగ లోపము లొనరించకుండ మెలఁగుచుఁ దనపిల్లల లోపము లెప్పటి వప్పుడు వారికిఁ గనఁబఱచి యిఁక నటులఁజేయకుండ నొప్పించుచుండును.

తే. గీ. నడతచక్కనకై యిలఁ గడఁగువార
లింద్రియావేశముల నిగ్రహించుటకును

మొదట నలవాటు గావించి బుద్ధి నెపుడు
వశమునం దుంచి మెలఁగంగవలయుఁ జుమ్మి.

నిర్మలచిత్త మెంతసామర్థ్యమునైనఁ గలిగించును. శిష్టసేవచే నిర్మలచిత్తమలవడును. క్షమ సత్యము శుచి సదాచారము భూతదయ పరుషము లాడకుండుట నిత్య సంతోషము దేవబ్రాహ్మణభక్తి యుక్తాయుక్తవిచక్షణత న్యాయము వదలకుండుట యను లక్షణములు శిష్టుల నాశ్రయించియుండును. మానవబలాబలములు మనస్థైర్యములచేఁ దెలిసికొనఁదగియుండుం గాని కేవలము దేహదార్ఢ్యమువలనఁ గాదు. ఎల్లకాలమును మంచిపనులనే చేయుచు నిజముచెప్పుచుఁ బరోపకారియై దయచూపుచు మృదువాగ్రచన చేయుట మనస్థైర్యముననే కలుగును. ప్రవర్తనము ప్రవాహమువంటిది. అభ్యాసములు దాని యుపనదులఁ బోలియుండును. పసితనమునుండియు సదభ్యాసములు చేయుచుండినను దురభ్యాసము లప్రయత్నముగను ననపేక్షితములుగను సంప్రాప్తము లగుచుండును. కర్షకుఁడు పొలములం జక్కఁబఱచి వేసినపైరునం దెన్నిసారులు నశింపుచేయుచుండినను విడువక మొలిచి పైరు నడఁచివేయు కలుపువలె శిశుప్రవర్తనము నెన్నితెఱంగులఁ గాపాడుచుండినను దురభ్యాసము లంకురించి యుక్తప్రవర్తనాభంగకారకము లగుట సంభవమగుచుండును. ఈదురభ్యాసము లనుకలుపుమొక్కల నేరివేయుట కాదినుండియుఁ బ్రయత్నించనిచో నొకయేటి గాదము పదియేండ్ల విత్తనమగున ట్లనంతర మది యసాధ్యమగుట నిక్కము. బహుజనసమ్మతమగునటుల నింద్రియవ్యాపారముల నలరువారలే యుక్తప్రవర్తనము కలవారని చెప్పనగును. సత్క్రియాకలాపములచే నింద్రియములు వశవర్తులయి యుక్తప్రవర్తన నలవఱచును.

ఋజువర్తనగలవారికి సహేతుకములగు న్యాయమార్గము లయాచితముగ స్ఫురించుచు విజయము నాపాదించును. ముఖకళంకము లద్దమునఁ గనఁబడునట్లు దోషములు హృదయదర్పణమునఁ దోఁచుచుండును. పేడకుప్పయందుఁ బడినను రత్నము స్వప్రకాశము కోల్పడని లాగున నపజయ మొదవినను ఋజువర్తనము వికాసహీనముకాఁ జాలదు. సద్వర్ణము శరీరకాంతి నింపునట్లు సత్కల స్వదేశము నలరఁజేయును. దుర్వృత్తి కించిత్కాలోన్నతి నందినను వెన్నముద్దబాణమువలె విచ్ఛిత్తికలిగి భంగపాటొందుట నిశ్చయము. కపటవృత్తి మాటలాడ నలవాటుపడినవారి కంతశ్శుద్ధిగఁ బల్కుటెటులో తెలియదని చెప్పవచ్చును. వారుమాత్రము తెలివితోఁ బ్రవర్తించుచుంటిమని భావించెదరు కాని వారితో సంబంధముగల యెల్లవారును నిజము తెలిసికొనియే యుందురు. చూచుట కింపునింపు నిర్గంధకుసుమమువలెను మనోహరమగు నభోజ్యఫలమువలెను సుందరాంగులయ్యు సద్వర్తనలేనివారు లోకగర్హ్యత నందుచుందురు. యుక్తవర్తనముగల మానవుఁడొక దేశమున కెల్ల సహకారియగును. వాని కలరు బలము చక్రవర్తులకును దురభము. దేశమెల్ల వాని ననుకరించును.

—— ♦పాలకాటిస్యాలకులు♦ ——

ఇఁకఁ బాలకాటిబావమఱఁదులో? వారు నలుగురు. అందిరువురు మామ ప్రథమ భార్యాపుత్రులును నిరువురు ద్వితీయభార్యాపుత్రులును. అందు ద్వితీయభార్యాపుత్రుల యోవ్యాయములే యవిదితములు. ప్రథమభార్యాపుత్రులలోఁ బ్రథముఁడు వైద్యనాథము. తాతదే కాఁబోలుఁ దన్నామము. తాతవలె నీతఁడు జ్ఞానచక్షువుఁ బడయలేకపోఁగాఁ జర్మచక్షువునకుఁ గూడఁ గర్మమడ్డుపడ్డది. అయినను మృదంగవాద్యాదులలో మిక్కిలి సమర్థుఁడఁట. అవి కావలసినవారికిఁ గఱపుచు నక్కడనో యిక్కడనో పరుల సాహాయ్య మవసరములేకుండ బ్రతుకుచున్నాఁడు. అంధుఁడగుట ననుజ నవలోకించుట కభిలషింపఁడు. ద్వితీయస్యాలకుఁడు విశ్వనాథము. ఇతఁ డింగ్లీషులో స్కూలుఫైనలు ప్యాసయ్యెను. అనంతశయనప్రాంతములో స్కూలుమేష్టరుగా నున్నవాఁడఁట. నాయన యుత్తరక్రియలలో ననుఁ గూర్చి యొక కార్డు వ్రాసెను. తదాది మరలఁ దల్లేఖ యెఱుఁగము. జాడగూడఁ దెలియదు. మా మామ మేనమామకూఁతుమగఁడు చిదంబరయ్యరు నరసరావుపేట మొదలగు గుంతకంటి రైల్వేమార్గములో స్టేషను మేష్టరుగా నుండుచుఁ గొన్నాళ్ళు వెలఁదిరుఁ దానును వీరివృత్తము విదితము చేయుచునుండెడివారు. అస్మద్ధర్మాంగి నాహ్వానించి యాదరించుచునుండెడివారు. వారును దూరమైరి. అస్మదీయ పుత్రపుత్రికల యుపనయన వివాహముల కాహ్వానపత్రికలంపుట కడప్రిమ్న తెలియదు. ఇవ్విచారముతోనే మేము రామేశ్వరయాత్ర చేసి మరలుటలోఁ బాలకాటిమార్గముగాఁ బఱతెంచితిమి. ఆవారి యావాసమైన గోవిందరాజపురము గోచరించెను. పెండ్లము పినతండ్రి కనఁబడియెను. ఆయన మేనమామ యొక గంతలో మ మ్మవలోకించెను. ఎవరువీరని యాయనను బ్రశ్నించెను. ఉన్నవిధ మాయనచే నుక్తము. అద్భుతపడి యాయన యత్యాదరముతో నాత్మగృహమున కాహ్వానించెను. ఉత్తరదేశములోఁ బుత్రు లున్నతోద్యోగములో నున్నవారఁట. తానును దత్స్థలముననే యుండుచు నక్కాలమం దక్కడి కరుదెంచెనఁట. పదివండ్రెం డేండ్ల పౌత్రి యొకరితయు నాయనతోనే యాయింట నుండియుండిరి. మా కాతిథ్యమిచ్చుటకు మనుమరాలు చిన్నది. తాను మగవాఁడు. పైన ముదుసలి. ఇదియంతయు విదితము చేసి మన్మందిరనే మడిగట్టుమనెను. భోజనపదార్థము లన్నియుఁ దెచ్చి పోయి దగ్గఱఁ బూరించెను. 10 దినము లున్నఁగాని మిమ్ముఁ బంపననెను. కర మాదరించెను. పెండ్లియైన పిమ్మటఁ బెండ్లము నిటకుఁ బంపిపోయిన పెద్దమేనత్త సీతాలక్ష్మమ్మ పెద్దలలోఁ గలసినది. మఱియొక మేనత్తయు మరణించినది. అమాయికురాలై యందువలననే పతిచేఁ బరిత్యక్తయై పరులయిండ్లఁ బనిపాటలుచేసి బ్రతుకుచున్న మఱియొక మేనత్తమాత్రము మా యాగమనమును విని మహాసంతోషముతో నెక్కడనుండియో యేతెంచినది. ఎంతయుఁ బ్రేమచూపినది. ఇంతమాత్ర మే మెఁగిపంచుల కీయిరువుర ముఖ్యుర మాత్ర మీక్షించితిమి. నా నాతి నాయన పోయినను నన్నైనను గన్నులఁ బడకపోవుటకుఁ గరము చింతించెను. అంధుఁడైన వైద్యనాథము వటుంచినను విశ్వనాథము నైనను వీక్షింపకపోతినని వేమాఱు లనుకొనియెను. పినతండ్రి కతని యుదంతమే యవిదితము. ఏమి చేయును? అక్కడి కన్నులపై నాశవదలెను. స్యాలకుల సంగతి యెట్లున్నను నస్మదాగమనమున కా గోవిందరాజపురమువా రందఱుఁ గుతూహలపడిరి. 14 ఏండ్లనాఁడు 13 ఏండ్ల ప్రాయమునఁ బరిణీతయై పరదేశమున కరిగిన బంధుబాలిక పతిసుతసహితముగాఁ బఱతెంచెనని పరుగుపరుగున నరుగుదెంచిరి. పిల్లలను మమ్ముఁ

జూచి ప్రేమరసము కురిపించిరి. ఇంటింటికిని వెంటఁబెట్టుకొనిపోయిరి. ఎంతెంత సేపో యుంచుకొనిరి. అట్లాదరణచేతను నాదృతులమై ప్రయాణము చేయుచోఁ బత్ని పినతండ్రిని బినమేనత్తనుగూడ బయలుదేరుమనియెను. అన్నమునకే సున్న గా నేల యిక్కడఁ బడియుండెదరనియు యీపక్షమున మిమ్ము మేము పోషింతుము రండనియు నాహ్వానించెను. పినతండ్రియు నూర్లూనైనలువలకు నింగ్లీషు చదివినవాఁడు. అట్టివాఁ డనురించిన సొంతులకైనను నక్కలకు వచ్చునని యేనును నిష్టపడితిని. కాని యీ యాతవబిడ్డఁ దక్షిణతింపఁడు. పిల్లల పెండ్లిండ్లకు వత్తునని కల్ల లెవ్వరైనా చెప్పి చెల్లెలిని బ్రయాణము చేసెను. ఆమెయైనను నింత పనిపాటలు చేయుచుఁ బడియుండునని ప్రమోదపడితిమి. పయనమైతిమి. తిరుపతికి వచ్చితిమి. పాప మాపె పరమప్రేమమై దించుకుండఁ బిల్లలఁ దిరుపతికొండ నెక్కెను. తిరుపతియాత్ర జరిపి కడపటఁ గాళహస్తికి వచ్చితిమి. ఆంధ్రదేశమున నడుగుపెట్టుటతోడనే యవిదితైతద్భాషయగు నామె మనస్సు తిరిగిపోయినది. మనసు త్రిప్పుకొనలేక యత్యిష్టములైన యాత్రీయ వస్తువులు కొన్ని యన్నబిడ్డ కర్పించి యాఁగిపోయెను. ఈ శ్వశురసంబంధులును సొంతయుఁ బ్రేమకలవారే కాని భాషాంతర దేశాంతరములు ప్రతిబంధకములు. ఆ మీఁద సార్థకనామ్నిత. అక్కడికి నిక్కడికి రాకపోకల రైల్చార్జియే 25 రూపాయలు. అట్టిచో నేమివత్తురు? ఏమి ప్రేమింతురు? తల్లిదండ్రులే యున్నఁ దప్పక పోయెడిది కాని యాభాగ్యమున కభావము ఈ శ్వశురునిది కౌండిన్యసగోత్రము.

—♦ మఱఁదలు ♦—

మఱఁది పిచ్చయ్యమాత్రము యద్వివాహమున కెనిమిదినెలలవాఁడు. కాని మఱఁదలు జానకి తరువాత నెన్నియో యేండ్లకుఁ దాఁ బుట్టినది. అన్నవివాహ మద్దాని బదులిచ్చియే యాచరింపవలసివచ్చినది వీనికింబోలె వీని మేనమామ కొడుకు జానపాటి సీతారామునకును జెల్లెలిని బదులిచ్చియే వివాహము చేయవలసివచ్చెను. కాని యీ మేనత్తమేనమామబిడ్డ లభ్యులు రెండుక్రోసులదూరములోపలనే యుండు తంగెడ వేమవరగ్రామనివాసులై సంతతసమావేశము జరుపుకొనుచుండుటచేఁ దద్వినిమయవివాహముపైఁ దలిదండ్రులకే కాక వధూవరులకును వాంఛ లేకపోవుటయు నన్యత్ర యన్వేషణమొనర్చిరి. ఆ యన్వేషణములో ననుకూలసంబంధములే యరుదెంచినవి కాని యవ్వారి కర్త మవ్వాని కడ్డమయ్యెను. అయ్యెడ చేతనభట్ల వెంకటకృష్ణశాస్త్రి కొడుకులకును బిడ్డలను బదులిచ్చియే పెండ్లిండ్లు చేయవలసివచ్చుటయు నందాయన మూఁడవబిడ్డ శారదాంబను బిచ్చయ్యకిచ్చి రెండవకొడుకు సుబ్బయ్యకు జానకిని బెండ్లిచేయుటకు సంకల్పించిరి. మాయత్తమామలతో మాటలాడిరి. మా మామమాత్రము మంచిదనెనుగాని యత్త యంతమ్మకే యది యనిష్టమయ్యెను. శాస్త్రిగారి రెండవబిడ్డ సుబ్బమ్మకూడ నప్పటికవివాహిత. ఇద్దానికిని బిచ్చయ్యకును నీడుగాదనియు మాఱిట్లు సంకల్పించిరి కాని యితరోహచేఁ గాదు. ఈ జైనను గాకున్నను పెద్దదానినే యీయవలయునని యంతమ్మ పట్టుదల. ఆమెయు వెంకటకృష్ణశాస్త్రియు నప్పసెల్లెండ్రబిడ్డలే యగుట ననేకథా చెప్పియు నొప్పింపలేకపోయెను. సుబ్బమ్మను వప్పిచెర్లలోని లంకా శాస్త్రుల కొడుకు కిచ్చి యాయన బిడ్డను సుబ్బయ్యకుఁ జేసికొనియెను. సుబ్బమ్మను బెండ్లిచేసికొనకుండుటచేతనే పిచ్చయ్య యిన్నాళ్ళు పృథివిపై మసఁగలిగెను. దానిఁ బెండ్లాడిన శాస్త్రుల కొడుకు దండధరదండ కప్పుడే పోయియుండెను. బాలవిధవయై యది పాటయుఁ బద్యము నేర్చుకొని పాండిత్యము కొంత యార్జించి యిప్పటి

స్త్రీస్వాతంత్ర్యవాదినులవలెఁ బూర్వాచారమును విడువకయే పురాణప్రవచనము గూడఁ బొనరించుచున్నది. ప్రాజ్ఞులకే పరితోషము కలిగించుచున్నది. వెంకటకృష్ణశాస్త్రి మూఁడవబిడ్డ శారదాంబను గానకళావిదుఁడైన కంభంపాటి సత్యనారాయణయ్యకుఁ గన్యాదానము గావించెను. దానికిని దండ్రి గానము గఱపెను. అక్కవలెనే యదియు యతిక్రాంచినస్వాతంత్ర్యాధికముగా నభిజ్ఞుల నానందపెట్టఁగలది యైనను మగనాలి యగుట నాటుపడియున్నది మగఁడు సత్యనారాయణ మాసమునకు నూనూరు నూఱు రూపాయలు హైదరాబాదులో నార్జించుచుఁ జాలమందికి సంగీతము కఱపుచున్నాఁడు. అట్టివానితో నట్లు భోగించు నదృష్టముగల శారదాంబ పిచ్చయ్య కేల ప్రాప్తించును? మఱియు

నా మేనకోడలి కొడుకైన యినుపకుతికె శంకరశాస్త్రికిఁ బ్రథమభార్యావియోగ మగుటయు మరల నింకొక చెల్లెలిని బదులిచ్చియే పరిణయము జరుపుకొనవలసి వచ్చెను. అప్పుడు నేను జానకిని వానికిచ్చి వాని చెల్లెలిని పిచ్చయ్యకుఁ జేసికొండని చెప్పితిని. శంకరశాస్త్రి మొదటి పెండ్లము నందా చిననరసింహము తనయ. అది బ్రదికి యున్నప్పు డవ్వాఁడు కొట్టిచంపెనని కోపవశత నెప్పుడో నరసింహ మనియుండెనఁట. ఆమాటపట్టుకొని యత్త యంతమ్మ యీసంబంధమునకుఁ గూడ నభిమతింపక పోయెను. అన్యత్ర పెండ్లాడి యీశంకరశాస్త్రి యనేక పుత్రపుత్రికలఁ గని 50 రూపాయల వేతనముగల యుపాధ్యాయకోద్యోగమును జేయుచు సుఖస్థితియై యలరుచున్నాఁడు కాని పెండ్లామును గొట్టిచంపలేదు. అట్టి యుత్తముఁడు జానకమ్మ కేలసమకూరును? వీండ్ర దుష్కర్మము వేఱుగానున్నది. మంచిసంబంధములు రెండును మాయత్తమామ లిట్లు పోఁగొట్టుకొని వదపడి పట్టి జానకిని 12 వ యేటఁ బిన్నెలిపిల్లనికిఁ బెండ్లిచేయుటకుఁ దీర్చిపడిరి. వధూవరుల కీడుగాదని వారును వీరును జెప్ప నరిగి నేను బరికించితిని. ఈడే కాక జోడుగూడ నుష్ఠువుగాఁ గనుపట్టినది కాదు. యౌవన మాసన్నమగుచున్న 12 ఏండ్ల ప్రాయపు సర్వాంగసుందరి జానకి. 13, 14, ఏండ్ల ప్రాయ మున్నను బాల్యమునకుఁదగిన పటిష్ఠతలేని ప్రాబాల్యుఁడు నరసింహము. అట్టిదాంపత్య మభిమతము గాక యుస్మ దభిప్రాయ మత్తమామలకు నివేదించితిని. దీనికంటెను మేనటికమే మేలంటిని. మేకొనిరి. కాని జానకికే యది సమ్మతము కాకపోయెను. మేనమామసూనుఁడును నీతుజోడులలోఁ గాని యందచందములలోఁ గాని నరసింహముకే ప్రరుడించును గాని బాలుఁడగుట నప్పటికి బయలుపడకున్నను బాల్యపంచికపుఁ దెలివితేటలు బాగుగాఁ గలవాఁడు. కలుపుగోలుతనము కావలసినంత గలిగియున్నది కాని శుద్ధబుద్ధావతారము గాదు. అట్టి మేనమామకొడుకుతోడి యతిపరిచయమే వానియెడల జానకి కవజ్ఞతాభావ మంకురింపఁజేసినది. శ్లో. దూరస్థాః పర్వతా రమ్యాః స్వఖ్యాపస్థాశ్చ బర్బరాః. ఇదియునుంగాక 400 రూపాయల నగలు పెట్టుకొనవచ్చునని నాయనమాటలను బట్టి నమ్మినది. నాయనను గౌగిలించుకొని నాకు సీతారాముఁడు వలదని వాకొనినది. శోకించినది. వీని యన్నిఁటికి నమాయికుఁడైన యప్పయ్యకు దోరేపల్లి కృష్ణయ్య దుర్బోధలు తోడైనవి. పిన్నెలిపిల్లవానికే పెండ్లమునుజేసినవి. 400 రూపాయల నగలు నట్టేటఁ గలసినవి. అప్పయ్య యాత్మీయున్నపుడు 400 రూపాయలనగలు పెట్టలేకపోవుటయు శక్తికిమించియు నుబ్బయ్యయు నబ్బాటనే యనుసరించెను. చివరకు జానకికి మగఁడుగట్టిన మంగళసూత్రమే నగయయ్యెను. పిచ్చయ్య పెండ్లము యుచ్చనగాయు లాడుచుండఁగనే జానకి సమర్తాడెను. గర్భాధానము గావింపఁబడెను.

అత్తింటి కనుపఁబడెను. కోన్నాళ్ళు కూడియుండిరి. కాని యన్యోన్యానురాగ మద్భి నుమము. అత్తమామల యనుమాన మగ్గలము. వంక లేటిరి. అంకులు గట్టిరి. అది యందగత్తె. యౌవనవతి. యౌవనవతుల యౌవనవంతు లన్యోన్యభావముతో నవలోకించుటయు సంభాషించుటయు సర్వసాధారణము. ఉభయులు నొకతీరువారైనప్పుడు యభివాదములును నారంభమగును. అంతదూరము రాకముందే యట్టి యువతీయువకులు పరస్పరము భాషించినను గొన కొకచోఁ గనఁబడినను చెడువాడుక సిద్ధమగును. అట్టి వానిలోనే యద్దాని నల్లరిపాలు చేసి యత్తమామ లాత్మజాచేఁ గొట్టించుచు నాఖరు కాత్మాలయమునుండి యవల ద్రొబ్బుటయు నది ఘట్టింటికిఁ బోవుటయుఁ బోసఁగెను. అదియే యపరాధము మోపి కోడలి గొడవ యెత్తక యత్తమామలు మరలఁ బట్టికిఁ బరిణయము చేతుమని ప్రచురపఱచిరి. అవ్వారి కైదుగురో యాఱుగురో యాడపిల్లలు. విక్రీతల విడిచినను తిరిగి బదులిచ్చుటకు మతియొక పిల్ల మనియున్నది. అందువలన వా రట్లు ప్రచురించుటయు జానకి తలిదండ్రులు దానిఁ దద్గృహమున దిగవిడిచిరి. వీరు వెడలనడఁచిరి. తరువాత నరసింహమునకుఁ బెత్తండ్రి పెండ్లమును జానకికి జనని పినతల్లియు నగు తంగిరాల సీతమ్మ తత్కాలమునఁ దనయింటనుండుచున్న తన్నరసింహముతోఁ గలపవలెనని జానకిని రప్పించుకొనెను. వారిది నిజామురాష్ట్రమునకుఁ జేరిన నల్లగొండజిల్లా మిరియాలగూడెము తాలూకాలోని యూదగిరిపల్లె. అక్కడ నిరువురిని గూర్చి కడకుఁ గలపఁగలిగెను. ఐదాఱుమాసము లుంచుకొనెను. తరువాత నిరువురిపోషణము భరమయ్యెను. నరసింహ మెక్కడఁ బ్రవేశించినను మరల నరుగుటకు మనసుపెట్టఁడు. పెళ్ళిపొమ్మనునంతపఱకు వెడలఁడు. ఆఖరు కామెక్కడ గూడఁ దీఱుటయు నంగనను వెంటఁబెట్టుకొని మట్టపల్లి క్షేత్రమును జేరెను. అక్కడి యర్చకుల పైఁ బడె నాభారము. వారును వహింపలేక వసరుమండుడు దగ్గఱి తంగెడలో నున్న మామయే తద్దంపతులఁ దనయింటికిఁ దోడ్కొనివచ్చెను. అక్కడను 5, 6 నెలలుండిరి. అప్పుడు నిజముగా నెలఁత యుండుఁ గళంకమును గనఁగొనియో సమాజశ్రద్ధమగు ధోరణి నేనో చావఁగొట్ట మొదలుపెట్టెను. చావనీ బ్రతుకనీ యని శ్వశురుఁడు స్వాత్మజాసహితముగా జామాతను సాగనంపెను. వెంటఁబడివచ్చు పెండ్లమును బండలగుండ్లతోఁ బడమోదుటను బరికించి తద్గ్రామవాసులు తంపిఁయింటు దిగవిడిచిరి. అక్కడి కాశ వదలి యవ్వార లుంచుకొనిరి. నరసింహము సరిగాఁ బిస్సలిఁ బ్రవేశించెను. పెండ్లిప్రయత్నము చేయఁబడియెను. మొదటిపెండ్లమునకు మూఁడో నాలుగో యెకరముల భూమి ముందిచ్చి పిదపఁ గొదమగుండ్లగ్రామవాసి లంకా నరసమ్మ బిడ్డను బరిణయమాడెను. ఆయన కొడుకున కనుజను బరులిచ్చెను. మిగిలిన సాగ సేయులున్నను నరసింహము రెండవపెండ్లమునకుఁ గురులదగ్గఱనే కొదవయుఁట. కురులులేని కోమలి కొదవసాగ సెట్టిదియో కోవిదులకే యెఱుక. అట్టిదాని కర్హుఁడైన నరసింహము చక్కనిమక్కతో సంసార మెట్లు చేయును? మోటువానిచేతికి మొగలి పూవిచ్చిన మడిచి యెక్కడనో పెట్టుకొనును. ఆత్మధవునిచే ననాదృతయై నింకు జవ్వనమందుండిన నెలఁత కలంకరహితయై యుండుట కష్టము. నాథుఁడిచ్చిన 4 ఎకరముల పంటపలంతిలోని పంటను జోడించి జనకుఁడే జానకిని సంరక్షించుచున్నాఁడు. పైదిమలి చేతి విడెన యె వనితప్రియ కన్నట్లు జానకిచరిత్ర మింతతో సమాప్తము. జానకిచరిత్రతోనే స్వకీయుల చరిత్రగూడ సమాప్తము.

సహాయులు

౧ మెదక్ శివరామ రావు దేశముఖుగారు, నల్లపల్లి
౨ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౩ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణము, దుగ్గిరాల
౪ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యులు; అయ్యవార్లంగారు. కాకాపురం.
౫ రాయచూరి బండేరావుగారు, అయినాపురము.
౬ రాజా మంత్రిప్రెగడ రాఘవరావుగారు - లింగగిరి.
౭ చిక్కాల రాజా మట్టపల్లిరావుగారు - చెలకుర్తి. [illegible]
౮ నాదరగుల్ సంగమేశ్వరరావు దేశ్‌గారు శ్రీశ్రీ జగద్గురు శృంగేరి సంస్థాన [illegible]
౯ అద్దంకి ... తిరువేంగడ తాతదేశికాచార్యుల అయ్యవార్లంగారు, [illegible]
౧౦ మిణ్యాపురం రామకృష్ణారావుగారు, కొల్లాపురం.
౧౧ మల్లాది నరసింహమూర్తిగారు, ప్లీడరు, గురజాల.
౧౨ కొత్వాలి కమలాకరరావు దేశముఖుగారు, నల్లపల్లి.
౧౩ తురికాల వెంకటేశ్వరరావుదేశముఖుగారు, పులిగిళ్ళ
౧౪ రాజా మంత్రిప్రగడ వెంకటమహామహంకరరావుగారు, లింగగిరి.
౧౫ జింకా వెంకటసుబ్బారావుగారు, వకీలు, గురజాల.
౧౬ వద్దిరాజు సత్యనారాయణరావు దేశపాండ్యాగారు, కొడిపల్లి.
౧౭ గొట్టిపర్తి సుబ్బారావుగారు, వకీలు, సింగరేణి కాలరీసు.
౧౮ మారేపల్లి వెంకటశివరావు, మాధవరావు దేశముఖుగార్లు, కొక్కర్లపల్లి.
౧౯ దంటు లక్ష్మీనరసింహముగారు - సుద్దపల్లి.
౨౦ మద్దూరు సాంబయ్యగారు - పొగాకుకంపెని - పరుచూరు.
౨౧ కేశవరావు దేశముఖుగారు - పెల్లుట్ల
౨౨ ముద్దు చంద్రయ్య, మారేపల్లి మారుతిరావు దేశముఖుగార్లు కొత్తపల్లి. [తాలూ
౨౩ రాయప్రోలు సుబ్బారావుగారు, ప్రొఫెసర్, యూనివర్సిటీకాలేజి, హైదరా

అభినవసరస్వతి

సంపాదకుఁడు — నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును ప్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 8—0—0

ఈ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు.

1	విద్యాపాత్రపీఠగురుపరంపర	...	0	2	0
2	నీతిగీతులు (సుమతిశతకము, దానికి శ్లోకములు)	...	0	2	0
3	వాసవికాపరిణయ నాటకము	...	0	4	0
4	కలికోద్ధారిణి [ప్రాచీనప్రబంధము]	...	0	4	0
5	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
6	వత్సలనీతిశతకము	...	0	1	0
7	వర్నారావుపేట శతావధానము (తిరుపతివేంకటీయము)		0	8	0
8	సంగదోషము	...	0	8	0
9	వర్ణశబ్దవిచారము	...	0	2	0
10	పురశ్చరణము	...	0	2	0
11	విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
12	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
13	ఉద్ధాంధ్రమహాశిల్పీంద్ర చరిత్రము	...	0	10	0
14	సూతసంహిత (ఆంధ్రము)	...	2	0	0
15	భారతీయప్రబోధము (పిడుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0
16	ధర్మనిర్ణయము.		0	4	0
17	అస్పృశ్యతానివారణఖండనము(మల్లాది రామకృష్ణచయనులుగారు)		0	8	0
18	స్కాందమహాపురాణాంతర్గత నాగరఖండము (౧ సంపుటము)		1	0	0
19	డిటో నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
20	డిటో నాగరఖండము (3 సంపుటము)		1	8	0
21	డిటో నాగరఖండము (౪ సంపుటము)		1	8	0
22	పల్నాటివీరచరిత్ర		0	12	0
23	ఆరోగ్యభాస్కరము		0	6	0
24	భాగవతరహస్యములు		0	4	0
25	సోమేశ్వరశతకము		0	2	0

అభినవసరస్వతికార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరు జిల్లా.